# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...




శనివారం 1, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు


## రోడ్డు భద్రత మనందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్‌న్యూస్)- రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపులో భాగంగా శుక్రవారం రవాణాశాఖ వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుండి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జెండా ఊపి ప్రారంభించారు. 2వ పేజీలో...





## విజృంభిస్తున్న దోమలు

- దోమల దాడికి అల్లాడుతున్న సామాన్య ప్రజలు
- నివారణకు చర్యలు శూన్యం
- దోమ కాటుకు గురి కాకుండా వినూత్న ప్రయత్నం
- కాళ్లకు, చేతులకు ప్లాస్టిక్ కవర్లు

2లో

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : పెనుబల్లి మండలంలో దోమలు విజ్రుంబిస్తున్నాయి. సాయంత్రం 5 గంటల నుండి దోమలు దండయాత్ర ప్రారంభిస్తున్నాయి. ఆరు బయట కూర్చునే పరిస్థితి లేకుండా పోయింది. సరదాగా వీధుల్లో కూర్చుని ముచ్చటించుకునే వారి చుట్టూత దోమలు కమ్ముకుంటున్నాయి. సామాన్య ప్రజలకు ప్రజలకు దోమలతో కంటి నిండా నిద్ర కరువవుతుంది. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండడం, రాత్రులు ఉష్ణోగ్రతలు పడిపోయి చలి విపరీతంగా ఉంటుంది. ఈ క్రమంలో దోమలు సైర విహారం చేస్తున్నాయి. రాత్రి పగలు అనే తేడా లేకుండా దోమలు పట్టిపీడిస్తున్నాయి. మండల కేంద్రంలో, గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడం కూడా దోమల వ్యాప్తికి కారణంగా తెలుస్తుంది. సర్పంచి పదవి కాలం ముగిసినప్పటినుండి పంచాయతీ ఎన్నికలు ఆలస్యం అవ్వడంతో గెజిటెడ్ మండల అధికారులకు ప్రత్యేక అధికారులకు పంచాయితీ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు.



### ఘనంగా సాయుధ బలగాల

## డీ-మొబిలైజేషన్ పరేడ్

### ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రాపురంలో గల జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్‌లో 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లాఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు ప్లటూన్ కమాండెర్‌గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్‌లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఎస్పీకి వివరించారు.అనంతరం ఎస్పీ మట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. 2లో

- సింగరేణికి గడ్డు పరిస్థితులు నెలకొనేనా !!
- సి అండ్ ఎండీ బలరాం కొనసాగింపు జరిగేనా !?
- నేటితో ముగియనున్న ఇద్దరు డైరెక్టర్ల పదవి కాలం
- ఉత్పత్తి ముగింపు సమయంలో ఏమిటిదుస్థితి

## హతవిధీ.. ఇదేమి పరిస్థితి !!

2లో









### ఇంటి పన్ను వసూళ్లపై

## ప్రత్యేక దృష్టి

### ప్రజలందరూ సహకరించాలని కోరిన మున్సిపల్ కమిషనర్

సూర్య ప్రతినిధి ఖమ్మం : ఇంటి పన్నులు ట్రేడ్ లైసెన్స్ వసుళ్ళ కొరకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్క బిల్ కలెక్టర్ టీ షర్ట్ టోపీ ధరించి రెండు బృందాలుగా ఏర్పడి కమాన్ బజార్ కస్పా బజార్ లోని కమర్షియల్ షాపులను యజమానులను కలిసి ఇంటి పన్ను, పంపు పన్ను, ట్రే లైసెన్స్ వెంటనే చెల్లించాలని శుక్రవారం తెలియజేయడం జరిగినది. 2లో



### బోనకల్ సమీపంలో

## ఘోర రోడ్డు ప్రమాదం







- ప్రమాదానికి గురైన వ్యవసాయ కూలీల ట్రాక్టర్
- ఒకరి మృతి -ముగ్గురి పరిస్థితి ఆందోళనకరం
- పదిమందికి తీవ్ర గాయాలు ఆరుగురికి స్వల్ప గాయాలు
- ఓవర్ టేక్ చేయబోయపోతుండగా ప్రమాదం
- డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం
- సంఘటన స్థలంలో బంధువుల రోదన

7లో





# విజృంభిస్తున్న దోమలు

మొదటి పేజీ తరువాయి



ప్రత్యేక అధికారులు వారి శాఖల నిర్వహణలో గ్రామ పంచాయతీల నిర్వహణకు దృష్టి సారించడం లేదన్న విమర్శలు వినవస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం మురికి కాలువలు శుభ్రం రోడ్డు ప్రక్కనే చెత్తను పారవేస్తడంతో ప్రదేశాలు దోమల ఉత్పత్తికి కారణం అవుతున్నాయని స్థానిక ప్రజానికం ఆరోపిస్తున్నారు. దోమ కాటుతో పలు రకాల ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని భయాందోళన చెందుతున్నారు. దోమల భారీ నుండి తప్పించుకునేందుకు సామాన్య ప్రజలు మార్కెట్లో దొరికే మస్కిటో కాయ్ల్స్, బ్యాట్లు, అగరబత్తీలు వంటి దోమల సంహారణలను వినియోగిస్తున్నారు. వాటికి కూడా దోమలు లొంగకుండా రెక్కలు విధిస్తూ మనుషులపై దాడి చేస్తున్నాయి. దోమలు కుట్టిన వెంటనే విపరీతమైన దురద, చర్మంపై దద్దుర్లు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల దాడికి తట్టుకోలేక కొందరు వినూత్నంగా కాళ్లకు, చేతులకు ప్లాస్టిక్ కవర్లను చుట్టి కట్టుకొని దోమల బెండద నుండి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు దోమల నివారణకు చర్యలు చేపట్టాలని డ్రైడే ఫ్రైడే లు నిర్వహించి గ్రామ వీధుల్లో ఫాగింగ్ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రోడ్డు భద్రతవారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు విధిగా ధరించాలని, ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించడం సెల్ఫోన్‌లో మాట్లాడటం నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలకు గురి అవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని దాని ద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్ కాపాడుతుందన్నారు. ఈ ర్యాలీలో రవాణా, పోలీస్ శాఖ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రకాశం స్టేడియం నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ మీదుగా మున్నేరు వాగు బ్రిడ్జి వద్ద నుండి తిరిగి రైల్వే స్టేషన్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి వెంకటరమణ, సిక్స్త్ బెటాలియన్ సీఐ బ్రహ్మం,మోటార్ వెహికల్ అధికారులు మనోహర్, భీమ్ సింగ్, వెంకట పుల్లయ్య, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి





ఈ స్పెషల్ డ్రైవ్ లో దాదాపు 3 లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగినది ఈ స్పెషల్ డ్రైవ్ ఇంకా రెండు రోజులు రేపు ఎల్లుండి కూడా కమర్షియల్ ఏరియా అయిన గాంధీ చౌక్ బైపాస్ రోడ్డు గట్టయ్య సెంటర్ ఏరియాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. నగర ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్ను పంపు పన్ను ట్రై లైసెన్స్ చెల్లించి పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో పెట్ పార్కు, యోగ పార్క్ పెయిడ్ పార్కింగ్ ఏర్పాటు చేయడం కోసం మమతా రోడ్లోని ఎన్ ఎస్ పి స్థలాలను పరిశీలించారు. ఈ పార్కుల వల్ల ఆ ప్రదేశంలోని ప్రజలందరూ పెట్ పార్క్ వల్ల పచ్చదనం ఆహ్లాదకరమైన వాతావరణం అందరూ ఆరోగ్యంగా ఉండటం కోసం అందరికీ అందుబాటులో ఉండేలా యోగ పార్క్ ని ఏర్పాటు చేయడం కోసం టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఎంఎస్పీ స్థలాన్ని కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ నగరపాలక సంస్థలో ఇన్స్పెక్ట్ చేసి డిబి సెక్షన్లో ఎవరెవరు పనిచేస్తున్నారు అనేది పరిశీలించారు డిబి లో పనిచేసే వారే ఉన్నారా లేదా వేరే వాళ్ళు ఉన్నారా అనేది అడిగి తెలుసుకున్నారు

# ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్

మొదటి పేజీ తరువాయి



ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందన్నారు. అద్భుతంగా చేసిన పరేడ్ ను చూస్తే తమ శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయని తెలిపారు. అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే ఆ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు.

## పోలీసు అధికారులు, సిబ్బందికి మెడల్స్ అందజేసిన ఎస్పీ

పోలీసు శాఖలో పనిచేస్తూ విశిష్ట సేవలందించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాకు చెందిన 260 మందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మెడల్స్ ను అందజేశారు. పోలీసు శాఖలో వారి సేవలకు గాను విభాగాల వారీగా కఠిన సేవా, ఉత్తమ సేవా, సేవా పతకాలతో పాటు యాంత్రిక్ సురక్షా సేవా పతకాలను అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బందికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ పతకాలు సాధించిన వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రజలలో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచే విధంగా పోలీసు అధికారులు,సిబ్బంది భాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బీ సిఐలు నాగరాజు,శ్రీనివాస్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,హెూంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, ఎంటిఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# హతవిధీ..ఇదేమి పరిస్థితి !!

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి పరిస్థితి నానాటికి దిగజారి పోతుందా అన్న అనుమానాలు కార్మిక సంఘాలు, కార్మికుల్లో వ్యక్తమవుతోంది. 138 ఏండ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థను అభివృద్ధి చేస్తామంటూ ప్రభుత్వ పాలకులు చేస్తున్న ప్రకటనల్లో నిజం లేదనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణిని ప్రభుత్వాలు మారినప్పటికీ ఆదాయవనరుగానే చూసుకుంటున్నాయే తప్ప బొగ్గు గనుల విస్తరణ కోసం ప్రయత్నాలు చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ప్రభత్వ రంగ సంస్థగా ఉన్న సింగరేణి చుక్కాని లేని నావగా కొనసాగించాల్సిందేనా ?? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో సంస్థ సి అండ్ ఎండీ గా కొనసాగుతున్న ఎన్ బలరాం నాయక్ కు కేంద్ర ప్రభుత్వం పదివి గడువును మరోసారి పొడిగించాల్సి ఉండగా 2నెలలు గడిచినప్పటికీ అయన అనుమతి లేకుండానే రాష్ట్ర ప్రభుత్వ మౌఖిక ఆదేశాలతో కొనసాగుతున్నారని తెలుస్తుంది. సి అండ్ ఎండీ పదవికి 2 ఏండ్లకు ఒక్కసారి కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం సైతం ఎదురు చూస్తున్నప్పటికీ నేటికీ అందుకు సంబందించిన ఉత్తర్వులు ఎందుకు జారీ కావడం లేదో అంతుచిక్కని ప్రశ్నగా ఉందని చెప్పాల్సిందే. ఈ క్రమంలో ప్రస్తుతం సి అండ్ ఎండీ గా ఉన్న బలరాం 2నెలలుగా వేతనం తీసుకోకుండానే సెలవుల్లోనే కొనసాగుతూ వస్తున్నారు. అయినప్పటికీ సంస్థ నిర్వహిస్తున్న అధికారిక కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటున్నారో అర్థం కావడం లేదని కార్మిక సంఘాల నాయకులు అవాక్కవుతున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వ పాలకులు మౌఖిక ఆదేశాల మేరకే అయన పాల్గొంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## నేటితో ముగియనున్నఇద్దరు డైరెక్టర్ల పదవి కాలం

ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి అభివృద్ధికి సి అండ్ ఎండీ, మరో నలుగురు డైరెక్టర్లు కొనసాగుతూ ఉండేవారు. కాలక్రమేనా ప్రస్తుతం సి అండ్ ఎండీ తో పాటు ఇద్దరు డైరెక్టర్లు మాత్రమే సంస్థలో కొనసాగుతున్నారు. సి అండ్ ఎండీ పదవికి కొనసాగింపుగా నేటికీ ఉత్తర్వులు లేకపోవడమే కాకుండా ప్రస్తుతం ఉన్న ఇద్దరు డైరెక్టర్ల పదవి కాలం నేటి ముగియనుంది. దీనిని బట్టి చూస్తే తెలంగాణాలో అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న సింగరేణిని నడిపించే నాధుడే కరువయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.కాగా సింగరేణి డైరెక్టర్( ఆపరేషన్)ఎన్ వి కె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి వెంకటేశ్వర రెడ్డి పదివి కాలం ముగిసిపోతుంది. ఈ ఇద్దరు 2023 ఫిబ్రవరి 1వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. ఈ ఇరువురికి మరోసారి కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు వస్తేనే డైరెక్టర్లుగా కొనసాగే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. లేదా ఆ ఇరువురు సింగరేణిలో జీఎం హెూదాలోనే కొనగనున్నారు. ఇందులో వెంకటేశ్వర రెడ్డి ఈ ఏడాది జులై 31 రిటైర్ కానుండగా, ఎన్ వి కె శ్రీనివాస్ 2026 జులై 31 వరకు విధుల్లో తమకు కేటాయించిన పదవుల్లో కొనసాగనున్నారు. అయితే ఈ డైరెక్టర్ పోస్టులకు మల్లి ఇంటర్వ్యూ లు నిర్వహించాల్సి ఉంటుంది. కాగా రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం వల్ల ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఆ డైరెక్టర్ల పదవుల భవిష్యత్ ఏంటో అర్థం కానీ పరిస్థితి నెలకొంది.

# అర్హులందరికీ సంక్షేప పథకాల అమలుకు కృషి జరుగుతోంది

**ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలి**

**పెదలను నిర్వాసితులను చేసే చర్యలను సింగరేణి యాజమాన్యం మానుకోవాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**'వనమానగర్'కు చెందిన 30 కుటుంబాలు సిపిఐలో చేరిక**





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చొరవతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులుగా ఉన్న ప్రతి కుటుంబానికి చేర్చే విధంగా కృషి జరుగుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో శుక్రవారం చుంచుపల్లి మండలం, పెనగడప గ్రామపంచాయతి 'వనమానగర్'కు చెందిన 30 కుటుంబాలు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరాయి. వీరికి ఎర్రకండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల ప్రతి పేదకుటుంబానికి చేరాలన్నదే కంమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని, అందుకోసం ప్రభుత్వంపై పోరాడేందుకు వెనుకాడబోమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇతర సంక్షేమపథకాలకోసం దరఖాస్తు చేసుకున్న వారిపేర్లు రాజకీయాలకు తావులేకుండా జాబితాలో చేర్చి పథకాలు అందించాలని, అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సింగరేణి స్థలాలపేరుతో పేదల ఇండ్లను ఖాళీచేసి నిర్వాసితులను చేసే చర్యలను సింగరేణి యాజమాన్యం మానుకోవాలని, సంస్థకు అవసరం లేని స్థలాలను ప్రభుత్వానికి అప్పగించి పేదలకు న్యాయం చేయాల కోరారు. సింగరేణి నిర్వాసిత కుటుంబాలకు ప్రస్తుత ధరలకు అనుగుణంగా పరిహారంతోపాటు ప్రత్యామ్నాయ గృహ వసతి కల్పించే బాధ్యత సింగరేణి యాజమాన్యానిదేనన్నారు. పార్టీలో చేరుతున్న నూతన సభ్యులు ప్రజలకు సేవలందించాలని సూచించారు. సిపిఐలో చేరిన ముఖ్యుల్లో దొమ్మేటి శ్రీనివాస్, తోట నవీన్, బోళ్ల సాయికుమార్, గుండ్ల రమేష్, తమ్మిశెట్టి సురేష్, వేముల నాగమణి, తోట స్వరూప తదితరులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, ఎస్ నాగేశ్వర్ రావు, నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, మల్లేష్, తిరుపతి, మన్నెం భాస్కర్, కట్టా శంకర్, ఉదయ్, భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో రాణించిన ఇల్లందు విద్యార్థి

### స్మార్ట్ రెగ్యులేటర్ ప్రాజెక్ట్ రూపొందించిన సంతోష్ కుమార్

### జిల్లా, రాష్ట్ర, దక్షిణ భారతదేశ స్థాయిలో గెలిచి జాతీయ స్థాయికి ఎంపిక



**ఇల్లందు సూర్య (మేజర్‌న్యూస్)–** స్థానిక సింగరేణి కాలరీస్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న సంతోష్ కుమార్ అనే విద్యార్థి తాను రూపొందించిన స్మార్ట్ రెగ్యులేటర్ ప్రాజెక్టును జిల్లా, రాష్ట్ర, దక్షిణ భారతదేశ స్థాయిల్లో ప్రదర్శించి జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైంది.తొలుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి ప్రదర్శనలు గత ఏడాది నవంబర్ 19 నుండి 21 వరకు అన్నపురెడ్డి లో జరగగా ప్రధమ స్థానాన్ని గెలుచుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అనంతరంరాష్ట్రస్థాయి ప్రదర్శనలు 2025 జనవరి7 నుండి 9 వరకు మహబూబ్నగర్ జడ్చర్ల లో జరగగా అక్కడ కూడా బహుమతి సాధించారు. అనంతరం దక్షిణ భారతదేశ ప్రదర్శన పోటీలు జనవరి 21 నుండి 25 వరకు పాండిచ్చేరిలో జరగగా అక్కడ కూడా తన రూపొందించిన ప్రాజెక్టును ప్రదర్శించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సంతోష్ కుమార్‌కు అదే పాఠశాలలో పనిచేస్తున్న జి. ధనలక్ష్మి గైడుగా వ్యవహరించారు.

## ఢిల్లీ అగ్రనేతలతో సమావేశమైన ఖాజాగౌస్ మొయినుద్దీన్




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ కో అబ్జర్వర్ గా వెళ్లిన కాజా గౌస్ మొయినుద్దీన్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సుల్తాన్పూర్ మజ్రా పురవీధుల్లో ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన వెంట లతిక దీక్షిత్ జి, ఏఐసీసీ ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మేషన్ మేస్త్రీలు,కూలీలు వెల్ఫేర్ బోర్డుపై అవగాహన కలిగి ఉండాలి

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి.






**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** అడ్డ మీద పనికోసం వచ్చే మేషన్ మేస్త్రీలు, కూలీలు, పెయింటర్స్, మట్టి పని చేసేవారు (అసంఘటితరంగ కార్మికులు) వెల్ఫేర్ బోర్డు గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి తెలిపారు. శుక్రవారం స్థానిక మార్కెట్ బిల్డింగ్ అడ్డా వద్ద తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిల్డింగు వర్కర్స్ యూనియన్ సీఐటీయూ సభ్యత్వం తీసుకొని దాని ద్వారా వెల్ఫేర్ బోర్డు కార్డు తీసుకోవాలని తద్వారా అనేక ప్రయోజనాలు లబ్ది పొందాలని సూచించారు. ఆడ పిల్లల పెళ్లికి వెల్ఫేర్ బోర్డు నుండి సహాయం అందుతుందని, ఇన్స్యూరెన్స్ సౌకర్యం కూడా ఉన్నదన్నారు. ప్రతి ఒక్కరూ వెల్ఫేర్ కార్డును తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో కామ నాగరాజు, సత్యనారాయణ కోరి, భద్రు, శ్రీను, రమేష్, కుమార్ మహమూద్, లక్ష్మణ్, కోటేశ్వరరావు, తది తరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచలోని లారీ అసోసియే షన్ బిల్డింగ్‌లో గంటా సత్యనారాయణ– సీత దంపతుల కుమారుడు మహేష్, మమత వివాహ వేడుకకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామంలో కొదుమూరి.వీరబాబు– సావిత్రి దంపతుల కుమారుడు పవన్ వివాహ విందు వేడుకకు హాజరై పెళ్లి కుమారునికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో నాగ సీతారాములు తో పాటుగా బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారినా మారని కాంట్రాక్టు కార్మికుల తలరాతలు








### ఏండ్లు గడుస్తున్నా పెరగని కాంట్రాక్టు కార్మికుల వేతనాలు

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వాలు మారిన కాంట్రాక్టు కార్మికుల తలరాతలు మారడం లేదని, ఏళ్లు గడుస్తున్నా కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెరగడం లేదని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం ఇల్లందులో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభ చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవన్ లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి అధ్యక్షతనజరిగింది.ఈమహాసభకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, సంఘం గౌరవ అధ్యక్షులు గుమ్మడి నరసయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు.టియుసిఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం పాల్గొని మాట్లాడారు. ముందుగా పిఎస్‌సిడబ్ల్యుసి రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్ షావలి మహాసభ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గుమ్మడి నరసయ్య, సూర్యం మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాల పెంపుదల కాలేదని విమర్శించారు. చట్టబద్ధంగా రావలసిన హక్కులు గాని వేతన ఒప్పందాలు గానీ సింగరేణి యాజమాన్యం అమలు చేయడంలేదని తెలిపారు.దాన ధర్మాల పేరిట, ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి పేరిట విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్న సింగరేణి యాజమాన్యం పర్మినెంట్ కార్మికులతో పాటు సమానంగా పనిచేస్తూ సింగరేణికి వస్తున్న లాభాలలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ కూడా ఉన్నది అనే విషయాన్ని మరిచి పోవడం దారుణం అన్నారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం గడిచినప్పటికీ వేతనాల పెంపుదల చేయకపోవడం కాంట్రాక్టు కార్మికులను ఆందోళనకు గురిచేస్తుందని పేర్కొన్నారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచే విధంగా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మహ సభలో పి ఎస్ సి డబ్ల్యు సి రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్ షావలి, ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, ఉపాధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి, సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్, కోశాధికారి సి వై పుల్లయ్య,తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో, ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, రాష్ట్ర నాయకులు, ఎం చంద్రశేఖర్, మూడు సంజివ్, కొత్తపల్లి రఘు, రాజశేఖర్, అమర్లపూడి శరత్, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, శేషయ్య, గురునాథం, బాలు, మంద పద్మ, దుర్గ సుమిత్ర, లింగమూర్తి, కృష్ణ, నిర్మల, వీరమ్మ, కే ఓసి, రామ్ కుమార్, ప్రసాద్,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఎంపిడిఓ సమావేశం



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** మండల కేంద్రం అశ్వారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రవీణ్ మాట్లాడుతూ అశ్వారావుపేట మండలం లో అశ్వారావుపేట, పేరాయిగుడెం, గుర్రాలచెరువు గ్రామ పంచాయతీలు నూతనంగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీలో విలీనం ఐనందున రాబోవు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో భాగంగా ఎంపీటీసీ స్థానాములను ఫైనల్ చేయటకు గాను డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయటం జరిగిందన్నారు. ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ కి నాన్ ఏజెన్సీ గ్రామ పంచాయతీల ఎంపీటీసీ స్థానములు ఫైనల్ చేయమని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇందులో భాగంగా పేరాయిగూడెం -2 ఎంపీటీసీ స్థానంలో వున్నా పాత అల్లిగూడెం గ్రామ పంచాయతీ నాన్ ఏజెన్సీ ప్రాంతం అవ్వటం వలన దానిని నాన్ ఏజెన్సీ ఎంపీటీసీ స్థానం అయిన ఉట్లపల్లి లో ఇప్పుడు కలపడం జరిగిందన్నారు. అదే విధంగా గతంలో ఏజెన్సీ ప్రాంతం అయిన వేదంతపురం గ్రామ పంచాయతీని నాన్ ఏజెన్సీ ప్రాంతం అయిన ఎంపిటిసి ఊట్లపల్లిలో ఉంచారన్నారు. కాని ప్రస్తుతం వేదాంతపురం జీపి ని ఉట్లపల్లి ఎంపీటీసీ స్థానం తీసివేసి దానిని ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతం అయిన వినాయకపురం ఎంపీటీసీ లో కలపడం జరిగిందన్నారు. గతంలో మొత్తం 17 ఎంపీటీసీ స్థానములు అశ్వారావుపేట ఉండగా అశ్వారావుపేట ఎంపీటీసీ లు -4, పేరాయిగూడెం -2 ఎంపీటీసీ లు మొత్తం (6) ఎంపీటీసీ స్థానం లు తీసివేయగా ప్రస్తుతం (11) ఎంపిటిసి స్థానాలు ఉన్నాయన్నారు. దీనిపైన అభ్యంతరము ఉంటే రాతపూర్వకంగా తెలియపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒక వరం



**ఇల్లందు, సూర్య ( మేజర్ న్యూస్)–** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు 2025-26 విద్యా సంవత్సరం లో అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గుండాల సందర్శించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇల్లందు ప్రొఫెసర్ వై చెన్నప్పయ్య ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ గుండాల వంటి మారుమూల ప్రాంతంలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదివే ఆర్థిక వనరులను పరిగణలోకి తీసుకున్నప్పుడు ఏజెన్సీ ప్రాంతం విద్యార్థులకు వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు అని కావున ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకుని భవిష్యత్తులో స్థిరపడాలని ,విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా హాస్టల్ వసతి కలదని, బస్సు పాస్ సౌకర్యం, స్కాలర్షిప్ వంటి సౌకర్యాలు అందుబాటులో కలవని ,ఈ ప్రాంత విద్యార్థులకు క్రీడలలో ప్రత్యేక క్రీడా నైపుణ్యాలు కలవని ,కావున డిగ్రీ కళాశాలలో క్రీడలకు అధిక ప్రాధాన్యత కూడా ఇవ్వబడుతుందని, కళాశాలలో సుమారు 4000 పైగా తో గ్రంధాలతో కూడిన అతి పెద్ద గ్రంథాలయం కలదని, కళాశాలలో విద్యార్థులకు ఉచిత వైఫై సౌకర్యం కలదని, ఇంకా కళాశాలలో విద్యార్థులకు కావాల్సిన ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో ఆలోచన చేసే అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం డిగ్రీ కోర్సులో జాయిన్ అయ్యే క్రమంలో మొదటి ఎంపికను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందును మొదటి ఆప్షన్ గా ఎంచుకోవాలని ఈ సదవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి ప్రభాకర్ రావు డాక్టర్ బి నాగేశ్వరరావు డాక్టర్ పి వెంకటేశ్వర్లు డాక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## 35 సంవత్సరాలు తరువాత వివాహ వేడుకలో కలసిన బాల్య మిత్రులు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** ఎన్నాళ్ళో వేచిన ఉదయం ఈరోజే ఎదురైతుంటే... అన్నచ్చందంగా 35 సంవత్సరాలు తరువాత బాల్య మిత్రులు ఒక్క చోటు కలిస్తే.. ఇంకేముంది చిన్ననాటి జ్ఞాపకాలతో... బాల్యం రోజుల ఆట పాటలు గుర్తు చేసుకొని ఒక్కసారిగా అందరూ చిన్న పిల్లలు లా మారిపోతారు. ఆనందమూతో కేరింతలు కొడుతూ ఒకరిని ఒకరు ఆప్యాయంగా అలింగనం చేసుకొని చిన్న నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పట్టలేని సంతోషం తో కుశల పలకరింపులతో ఎంతో మధురంగా గడుపుతారు. ఇదంతా 1989–90 వ సంవత్సరంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 10 వ తరగతి చదివిన విద్యార్థులు శుక్రవారం ఆ చిన్ననాటి స్నేహితులలో ఒకరైన మారం సుబ్బారావు కుమార్తె తులసి వివాహ వేడుకలో పాత స్నేహితులను వారి జ్ఞాపకాలను గుర్తుంచుకొని అందరికి ఆహ్వానలు పంపించి అందరూ కలిసేలే వేదికను ఏర్పాటు చేసిన సుబ్బరావు మిత్రుని కుమార్తె వివాహానికి అందరూ ఒక్కచోట కలసిన స్నేహితులు వారి ఆనందానికి అవధులు లేకుండా చేసిన అల్లరి అంత ఇంత కాదు. అందుకే తల్లి తండ్రులు తరువాత స్నేహానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. స్నేహితులు అందుకేనేమో స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం అంటారు. కవులు పూర్వ విద్యార్థులు సమ్మేళనం కావడంతో వారి స్నేహాన్ని వివాహ వేడుకకు విచ్చేసిన పలువురు గ్రామ పెద్దలు చిన్ననాటి మిత్రులను అభినందించారు. ఈ వేడుకలో స్నేహితులు ధారా వెంకట రామారావు, ఎస్ డి రషీద్, షేక్ ఖాసిం, బుర్రి సత్యనారాయణ, చీమకుర్తి యుగంధర్, ప్రసాద్, సురేష్, అద్దంకి సర్వేశ్వరరావు, చిట్రోతు శ్రీనివాసరావు దసరాదయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో గల శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో వాసవి మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు. తొలుత వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కీ ఉదయం 6 గంటలకు అమ్మ వరకు పంచామృత అభిషేకం అనంతరం ఎనిమిది గంటలకు 102 మహిళలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సభ్యులు దమ్మపేట ప్రధాన వీధుల్లో వాసవి మాత జెండాలతో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులందరికీ నారాయణ సేవ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, టౌన్ ప్రెసిడెంట్లు పసుమర్తి రామభద్రం, ధారా ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవెల్లి సురేష్, సంఘం మాజీ జెడ్పిటిసి, ఆర్యవైశ్య సంఘం నాయకులు పైడి వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య పెద్దలు దారా యుగంధర్, మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు మాడ లక్ష్మీనారాయణ, సంఘం సభ్యులు చారు గుండ్ల ప్రదీప్, సాయిరాం, అడపా సాయి, వెంకటేశ్వరరావు, దొడ్డ వినోద్, పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



### సామూహిక దీపారాధన,ప్రతేక పూజా కార్యక్రమాలు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండపంలో వాసవి మాతాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధన నిర్వహించారు. అమ్మవారికి రకరకాల నైవేద్యాలు సమర్పించి, పాటలతో మహిళలు సందడి చేశారు. వాసవి మాత ప్రజలందరినీ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో చల్లంగా చూడాలని, పాడి పంటలు పిల్లా పాపలతో తులతూగాలని పూజలు నిర్వహించి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ రాష్ట్ర నాయకురాలు తొండెపు నాగమణి, జిల్లా నాయకురాలు సరిత, పెండ్యాల నదియా, భానుమతి, సీతకుమారి, రామలక్ష్మి, ఝాన్సీ, శిరీష, కావ్య, చంద్ర కళ, శైలజ, సీమకుర్తి చిట్టెమ్మ, నంగునూరి మీనా, కంచర్ల రమాదేవి, వందనపు నాగమణి, కొదుమూరి అంజలి, చిట్లూరి పద్మ, వెచ్చ తాయారు, సీమకుర్తి నాగలక్ష్మి, పుల్లకండం సంధ్య, ఉడతా శైలజ, సారిక , కొదుమూరి గాయత్రి, వేముల అనురాధ, చిట్లూరి సాహితీ, దివ్య, రీతు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి వ్యవస్థాపకుడుగా మారడానికి వేదిక వై ఎఫ్ ఎస్ఐ - డాక్టర్ బి శ్రీదేవి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు నందు వైఫ్ ఎస్ ఐ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. యూనిసెఫ్, తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న యూత్ ఫర్ సోషల్ 21వ శతాబ్దపు నైపుణ్యాలకు ఇంపాక్ట్ అనే కార్యక్రమం ఉన్నత విద్యాశాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశానుసారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు టాస్క్ కన్వీనర్ , డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్, వైఫ్ ఎస్ ఐ మెంటార్ తోడేటి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరైన కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను భవిష్యత్తులో ఒక విద్యార్థి వ్యాపారాన్ని సమర్ధవంతంగా నిర్వహించే వ్యవస్థాపకులుగా తనను తాను తీర్చిదిద్దుకోవడానికి కావలసిన మెలకువలను తెలియజేశారు. వైఫ్ ఎస్ ఐ మెంటార్ తోడేటి రాజు మాట్లాడుతూ యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ ప్రధాన ఉద్దేశం విద్యార్థుల భాగస్వామ్యం తదుపరి ఫలితాలను విశ్లేషిస్తూ యువతను 21వ శతాబ్దపు నైపుణ్యాలతో పొందుపరిచే ప్రోగ్రామ్అని ఇది స్థానిక సవాళ్లను పరిష్కరించడానికి సృజనాత్మకమైన, విస్తరణకు అనుకూలమైన, స్థిరమైన పరిష్కారాలను యువతతో జతచేసి సృష్టించడానికి ప్రయత్నిస్తుందన్నారు. వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందించడం ద్వారా, యువత నిజమైన ప్రపంచ సవాళ్లను పరిష్కరించే ప్రభావవంతమైన వ్యవస్థలను నడిపించడానికి మరియు సామాజిక, ఆర్థిక పరివర్తనతో నడిపించడానికి విద్యార్థులను భవిష్యత్తులో తమను తాము తీర్చిదిద్దుకోవడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు తోడేటి రాజు, డాక్టర్ బి శ్రీదేవి, పి కృష్ణవేణి జి శేఖర్, బి సరిత, ఎస్ ఈశ్వర్, డాక్టర్ ఎమ్ రాజు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పేటలో వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం



**అశ్వారావుపేట, సూర్య, (మేజర్‌న్యూస్) –** స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం వాసవి మాత చిత్రపటాన్ని, కలశాన్ని ఊరేగింపు జరిపి కుంకుమ పూజలు నిర్వహించారు. మద్యాహ్నం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు ముత్తా సుమాకర్, ఆర్యవైశ్యులు సత్యవరపు బాలగంగాధర్, మోహనగంగాధర్, గుప్త తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

### పేకాటాడుతూ పట్టుబడ్డ ఆరుగురి పై కేసు నమోదు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురునీ అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. శుక్రవారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో ఎస్సై శివరామకృష్ణ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలిపారు. మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారులో కొంతమంది పేకాట ఆడుతున్నట్లు పోలీసు వారికి నమ్మదగిన సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలిసి వెళ్ళి పేకాట స్థావరంపై దాడి చేయగా పేకాట ఆడుతూ ఆరుగురు వ్యక్తులను రెడ్ హ్యాండ్ గా పట్టుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి ఆరు సెల్ ఫోన్లు, నాలుగు మోటర్ సైకిల్లు, రూ 8,160 లు నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.మండల పరిధిలో కోడి పందాలు, పేకాట, నిర్వహించినట్లు తెలిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీ ప్రాంతాల్లో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు ఎవరైనా నిర్వహిస్తే వెంటనే పోలీస్ వారికి లేదా 100 డయల్ చేసి చెప్పాలని తెలిపారు. చట్ట విరుద్ధమైన నేరాలు చేయడం ద్వారా వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబానికి హానికరం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజంలో శాంతిభద్రతలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్స్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఫుల్ సింగ్ నియామకం ఏకగ్రీవం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టిజి టిటిఎఫ్ మండల అధ్యక్షునిగా ఫుల్ సింగ్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో టిజీ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని టేకులపల్లి మండల నూతన కమిటీని నియమించారన్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా టి రామ్ కిషన్ తోపాటు పలువురిని కమిటీలో నియమించారన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై తమ శక్తి వంచన లేకుండా సంఘ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పదవి ఉన్న లేకపోయినా ప్రజల కోసమే పని చేస్తాం

### సన్మానముతో మరింత బాధ్యత పెరిగింది : మాదా దంపతులు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** పదవి ఉన్న లేకపోయినా ప్రజల కోసమే పని చేస్తామని తాజా మాజీ కౌన్సిలర్ మాదా సత్యవతి, శ్రీరాములు పేర్కొన్నారు. శుక్రవారం 21 వార్డులో మాదా దంపతుల ఆత్మీయ అభినందన, సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్మానముతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. వార్డ్ ప్రజలు చేసిన అభివృద్ధి పనులు వేనోళ్ళాపొగుడుచు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కాసుల వెంకట్, ఎం ఏ రజాక్, పి రాధాకృష్ణ, పిలక్ష్మి,పి, దాము, నీలిమ, పి నర్సింహా, రామ, మాదాసు సత్యనారాయణ, బెల్లం గట్టయ్య బొల్లం రాజేందర్, బొల్లం శీను వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులపై ఐఎంసి తనిఖీలను ఆపాలి

**-గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 22వ మహాసభను జయప్రదం చేయాలి**

**-మహాసభ వాల్ పోస్టర్ను విడుదల చేసిన నేతలు**

**-ఫిబ్రవరి 9న జరిగే మహాసభకు గ్రామీణ వైద్యులు భారీగా తరలి రావాలి**

**ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్ జనవరి31:**
మారుమూల గ్రామాలలో ప్రాథమిక వైద్యం అందించి జీవిస్తున్న గ్రామీణ వైద్యులపై ఐ ఎం సి డాక్టర్ల బృందాల తనిఖీలను వెంటనే నిలిపివేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 9వ తేదీన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 22వ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం ఖమ్మంలోని ప్రమీల హాస్పిటల్ కాంప్లెక్స్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ తోపాటు కరపత్రాలను అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈమహాసభకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క్,రె విన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రమేష్,గ్రామీణ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ తోపాటు పలువు రు యూనియన్ రాష్ట్ర నేతలు పాల్గొనున్నారని తెలిపారు. వైద్యుల పై ఐఎంసి డాక్టర్ల బృందం దాడులు చేసి కేసులు నమోదు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ప్ర భుత్వం గ్రామీణ వైద్యులకు పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి





అనంతారపు వెంక టాచారి,జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్, గరిడేపల్లి వెంకటరావ య్య, శ్రీనివాసరావు,పెద్ద భాస్కర్, ప్రముఖ న్యాయవాది సుగుణ రావు మండలాల అధ్యక్ష కార్యదర్శులు,గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## వరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
బోనకల్ సమీపంలోని ఎన్ఎస్పి కెనాల్ వద్ద ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో మృతి చెందిన యార్లగడ్డ వరమ్మ మృతదేహాన్ని శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాళ్ళ దుర్గాప్రసాద్ మండల కాంగ్రెస్ కమిటీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, బోనకల్ మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్ బోనకల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు, నాయకులు బండి వెంకటేశ్వర్లు, అంతోటి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ కృష్ణయ్య,పామర్తి గంగాధర్, పాల్గొన్నారు

## ఫిబ్రవరి 26న జరిగే మహా శివరాత్రి ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం

**-ఫిబ్రవరి 10న ఆట వస్తువులు జాయింట్ వీల్ వినోద ఏర్పాట్లకు వేలంపాట**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
ఫిబ్రవరి 26 నుండి ఐదు రోజులపాటు జరిగే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న జాతర ప్రశాంతంగా జరిగేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు అన్నారు. శుక్రవారం మధిర లోని మృత్యుంజయ స్వామివారి దేవాలయ ప్రాంగణంలో ఎండోమెంట్ ఈవో జగన్ మోహన్రావు అధ్యక్షతన తాసిల్దార్ రాళ్ల బండి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐదు రోజులపాటు జరిగే జాతర, స్వామివారి కళ్యాణం ఏర్పాట్లలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, ఫైర్, వైద్య ఎండోమెంట్ శాఖలతోపాటు స్వచ్ఛంద సంస్థలు దాతల సహాయ సహకారాలతో పూర్తిస్థాయిలో భక్తులకు సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జాతరకు సంబంధించి దుకాణాల ఏర్పాటు ఎగ్జిబిషన్ జాయింట్ వీల్ ఇతర వినోద అంశాల విషయంలో ఫిబ్రవరి 10న వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అధికారుల తో కూడిన కమిటీ పర్యవేక్షణ లో పారదర్శకంగా చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు.వేలంపాట పాడే రోజు పాడినవారు సగం మొత్తం తక్షణమే చెల్లించాలని,. మిగిలిన మొత్తం ఐదు రోజుల వ్యవధిలో ఎండోమెంట్ శాఖకు చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. జాతరలో వినోద సంబంధ జాయింట్ వీల్స్ కి పెద్దలకి పిల్లలకి ఒక్కొక్కరికి రూ.100 రూపాయలు, పిల్లల ఐటమ్స్ కు రూ.50 లుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. జాతర కొనసాగే ఐదు రోజులపాటు శాంతిభద్రతల పరిరక్షణ, ఎటువంటి అసాంఘిక కార్య క్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు సీఐ డీ.మధు తెలిపారు.మహాశివరాత్రి జాతర విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు, అధికారులు నాయకులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సహకారం కావాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, టౌన్ ఎస్ఐ సంధ్య, ఫైర్ ఆఫీసర్ టీ.బాలకృష్ణ విద్యుత్ శాఖ ఏఈ అనిల్ కుమార్, దెందుకూరు పి హెచ్ సి వైద్యాధికారి పృథ్వీరాజ్ నాయక్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, మడుపల్లి మాజీ సర్పంచ్ వేల్పుల శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు, బుల్లెద్దు రాజేంద్ర, షేక్ బాజీ, మాగం ప్రసాద్, సజ్జ ప్రసాద్ లతోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## టిఎన్జిఓస్ ఆధ్వర్యంలో ఉద్యోగులకు సత్కారం



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ఉద్యోగ విరమణ పొందిన పలువురు ఉద్యోగులను శుక్రవారం లో ఘనంగా సత్కరించారు.
వారి సేవలను ఉద్యోగ సంఘ నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, టీ జాక్ సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, టిఎన్జిఓస్ నేతలు పాల్గొన్నారు.

## మట్టూరు భద్రయ్య ను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జనవరి 31 :**
మండల పరిధి లింగాల గ్రామంలో శుక్రవారము తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, లింగాల నాయకులు, ప్రజలతో కలిసి లింగాల మాజీ సర్పంచ్ సీ పీ యం పార్టీ సీనియర్ నాయకులు మట్టూరు భద్రయ్యను, మద్దినేని నరసయ్య, పుల్లయ్య, తాళ్ల వెంకటేశ్వరావులను పరామర్శిం చినారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శివరాత్రి జాతరలో జాయింట్ వీల్ రేట్లు తగ్గించాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
ఫిబ్రవరి 26 నుండి 5 రోజులపాటు జరిగే మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతరలో ఏర్పాటు చేసే జైంట్ వీల్ రెట్లను అధికారులు తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మృత్యుం జయ స్వామి వారి శివరాత్రి తిరునాళ్ళలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనేలా అధికారులు అన్నిరకాల సదుపాయాలు కల్గించాలని కోరినారు. ప్రజలకు భక్తులకు ఆనందాన్ని చిన్నపిల్లలకు ఆహ్లాదన్ని కల్గించే జైంట్ వీల్ లాంటి ఆటవస్తువుల రేట్లు ప్రజలకు ఇబ్బంది కల్గించేలాగా పెద్దలకు 100 రూపాయలు పిల్లలు ఆడుకొనేవాటికి 50 రూపాయలు నిర్ణయించ డాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని బెజవాడ రవి బాబు తెలిపారు. ఇది భక్తుల జేబులు లూటి చేసి పాటదారుల జేబులు నింపేలా ఉందన్నారు. గత సంవత్సరంలో లాగా జైంట్ వీల్ లాంటి పెద్ద ఐటమ్స్ కి పెద్దలకు 75 రూపాయలు, పిల్లలకు 50 రూపాయలు ఉండేలాగా అధికారుల చర్యలు తీసుకోవాలని లేకుంటే జరగబోయే వేలంపాటను సిపిఐ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని బెజవాడ రవి హెచ్చరించారు.

# మాన్ పోర్ట్ హైస్కూల్ 60 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**







స్థానిక గుట్టల బజార్ లోని మాన్ పోర్ట్ హైస్కూల్ 60 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలు అటహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా డీఈవో సోమశేఖర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు, ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి విద్యతోపాటు నైతిక విలువలు వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులను సూచించారు. ప్రస్తుత పరిస్థి తులకు అన ుగుణంగా మారుతున్న విద్యార్థుల మనస్తత్వాల ను, జాగృతి, పరిచయ దిశగా సెలబ్రేషన్, నిర్వహించామని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ క్రమంలో చదువులు, ఆటలు సాంస్కలలో విద్యార్థులు సాధించిన విజయాలపై వార్షిక నివేదిక ప్రవేశపెట్టి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేశారు మరియు మరియు ఈ కార్యక్ర మంలో పూర్వ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకే చోట చేయడంతో స్నేహితులు ఒకరునొకరు కౌగిలించు కొని కుశల ప్రశ్నలతో యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క కార్యక్ర మంలో..ఎస్ బి ఐ టి, ఆర్ జె సి విద్యాసంస్థల చైర్మన్ ఆర్ జె సి కృష్ణ ,పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్, బ్రదర్ జోష్, బ్రదర్ థామస్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పేరెంట్స్, మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

---

# హల్ చల్ చేస్తున్న దొంగలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక రాజీవ్ కాలనీలో గురువారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడిన ఘటన చోటు చేసుకుంది . స్థానిక రాజీవ్ కాలనీలో నివాసం ఉంటున్న పోతురాజు సుబ్రమణ్యం గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం గురువారం సాయ ంత్రం ఖమ్మం ఆసుపత్రికి వెళ్ళగా అదును చూసిన దొంగలు రాజీవ్ నగర్ కాలనీ లోని ఇంటి తాళం పగులగొట్టి చోరికి పాల్పడ్డారు. ఈ చోరీ లో బంగారు , వెండి వస్తువులు అపహరించినట్లు సమాచారం దీనిపై పోలీసు వారు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

---

# సామాన్యులకు సైతం సేవల్లో..శెభాష్...

**-పారదర్శకంగా ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం...,-సామాన్యులకు సైతం సరళంగా సేవలు....**
**-రిజిస్ట్రేషన్లు, ఈసీ, ఇతర డాక్యుమెంట్ లకు సైతం ప్రాధాన్యం...,-అన్ని పత్రాలు ఉంటేనే రిజిస్ట్రేషన్**
**-పొరపాటులకు ఏమాత్రం తావివ్వని సబ్ రిజిస్టార్**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**




ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సామాన్యులకు సైతం పారదర్శకంగా సేవలు చకచకా జరుగుతున్నాయి. సబ్ రిజిస్టర్ జే.అరుణతో పాటు సీనియర్ అసిస్టెంట్ భూపాల్ కర్ణ, జూనియర్ అసిస్టెంట్ వివేక్ లు ఒక బృందంగా సబ్ రిజిస్టర్ సేవలను ప్రతి ఒక్కరికి చేరువ చేయడంలో ముందుండి పనిచేస్తుండడం వలన వారు జననీరాజనం పొందుతున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పత్రాలు అన్ని క్షుణ్ణంగా పరిశీలించి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ కార్యాలయం పరిధిలో ఖమ్మం రూరల్ తో సంబంధించిన మండలాలు ఉన్నాయి. సబ్ రిజిస్టర్ కార్యాల యంలో రిజిస్ట్రేషన్లతో పాటు, ఈసీ, వివాహ రిజిస్ట్రేషన్, స్టాంపులు మరికొన్ని సేవలు ఉంటాయి. ఇందులో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రధానంగా ఉంటుంది. పరిధి ఎక్కువగా ఉండటంతో రోజు పదుల సంఖ్యలో రిజిస్ట్రేషన్ లో ఉంటాయి. గతంలో ఈ కార్యాలయం గందరగోళంగా ఉండేది. ప్రస్తుత ఈ సబ్ రిజిస్టార్ వచ్చాక కార్యాలయంలో ప్రతి విభాగాన్ని క్షున్నంగా పరిశీలించి ఎలాంటి గందరగోళం లేకుండా ఏర్పాట్లు చేశారు. దీంతో వేగంగా పారదర్శంగా సేవలు అందుతు న్నాయి. సావాన్యులు సైతం పనులు అవుతన్నాయి. రిజిస్ట్రే షన్ కు ప్రధానంగా లింకు డాక్యుమెంటు కావాల్సి ఉంటు ంది. పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించి రిజిస్ట్రేషన్ అన్ని పత్రాలు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఇంత ప్రక్రియ ఉన్నా ఆలస్యం లేకుండా ఏరోజు స్లాట్ ఆ రోజే రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. సరైన పత్రాలు లేకపోతే నిర్మోహమాటంగా తిరస్కరిస్తున్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు ఒకేసారి అన్ని పత్రాలతో రావాలని మరలా ఆఫీస్ చుట్టూ తిరగవద్దు అని సూచిస ్తున్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారికి సరైన మార్గదర్శకాలు ఇస్తూ సులభంగా పని అయ్యేలా చూస్తున్నారు. ఎవరిని ఆఫీస్ చుట్టూ తిప్పిం చుకోవటం లేదు. సబ్ రిజిస్టార్ కూడా ఎప్పటికప్పుడు సిబ్బందికి మార్గ నిర్దేశం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ కి వచ్చిన వారు కూడా ఒకటి రెండు సార్లు రాగానే రిజిస్ట్రేషన్ అయిపోయింది అని ప్రజలు అభిప్రాయం చెప్తున్నారు. గతంలో ఎప్పుడూ ఎలాంటి పరిస్థితి లేదనీ గత ఈ మేడమ్ వచ్చిన తర్వాతనే మెరుగ్గా ఉన్నదని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు...

# బీ ఈ డి పరీక్షలో మాస్ కాపింగ్

**-కేసు నమోదు చేసిన పోలీసులు .**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక జే వి ఆర్ డిగ్రీ కాలేజీ నందు శుక్రవారం నాడు బిఈడి మొదటి సెమ్ పరీక్ష ఫస్ట్ జరుగుతుండగా మాస్ కాపీయింగ్ పాల్పడినారు.కనపర్తి సాయి కుమార్ అను అతని స్థానం లో గుడిపూడు శ్రీనివాసరావు అను అతను హాల్ టికెట్ పై తన ఫోటో పెట్టుకొని సాయి కుమార్ కి బదులుగా శ్రీనివాసరావు పరీక్ష వ్రాస్తుండగా జేవిఅర్ డిగ్రీ కాలేజీ చీఫ్ సూపరిండెంట్ పట్టుకొని పిర్యాదు మేరకు పోలీసు వారు కేసు నమోదు చేసినారు.

# క్రమశిక్షణ కొరడా ఝులిపించిన మున్సిపల్ కమిషనర్

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

4 డివిజన్లో వి నాగుబాయి ఔట్సోర్సింగ్ జవాన్ విధులకు సరిగా రానందున ఆమెని విధుల నుంచి తొలగిస్తూ ఈ విషయాన్ని మహాత్మా గాంధీ టౌన్ ఫెడరేషన్ కి తెలియజేస్తూ నాలుగో డివిజన్ లో ఆరో డివిజన్ సానిటరీ జవాన్ ని నియమిఇస్తూ మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.కమిషనర్ అకస్మతికంగా డిబి సెక్షన్ ని తనిఖీ చేయడం జరిగినది వారి ఆర్డర్ ప్రకారం పని చేయకుండా ఉన్నందుకు ఎవరి ఆర్డర్ ప్రకారం వారే పని చేయాలని వారికి సూచించడం జరిగినది. దానికి సంబంధించిన స్టిక్కర్ ని డిబి సెక్షన్ ముందు అతికించడం జరిగినదిఇంజనీరింగ్ సెక్షన్ లో పని చేస్తున్నటువంటి ముగ్గురు ఔట్సోర్సింగ్ పవన్ ,శ్రీనివాస్ ,శ్రీకాంత్ ఈ ముగ్గురిని తక్షణమే వారి విధుల నుంచి కలెక్షన్ కి ఆర్ ఓ కు అప్పగించడం జరిగినది వీళ్ళ రెస్పాన్సిబిలిటీ కింద వాటర్ ట్యాక్స్ కలెక్షన్ త్వరగా కలెక్ట్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది పవన్, శ్రీనివాస్ ,శ్రీకాంత్ ,ఇప్పటివరకు ఎటువంటి బిల్లు వసూలు చేయనందుకుగాను వారికి సంబంధించిన ఏఈ కి షోకాసు నోటీసు ఇవ్వడం జరిగింది. తదుపరి మూడు రోజులకెల్లా వారు బిల్ కలెక్షన్ చేయకపోతే వారిపైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇవ్వడం జరిగిందిఇంజనీరింగ్ సెక్షన్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో పని చేస్తున్నటువంటి పరికపల్లికరుణాకర్ వీధి దీపాలు మార్చటంలో, ఇతర పనులలో నిర్లక్ష్యం ప్రదర్శించడం వల్ల, కొత్తగా వచ్చినటువంటి వార్డు ఆఫీసర్ కి చార్జ్ అప్పగించకపోవడం కారణంగా కరుణాకర్ కి ఇమ్మీడియేట్గా షో కాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ ఖమ్మం నగరపాలక సంస్థ ద్వారా నర్సరీ ఎస్టాబ్లిష్ చేయడం జరిగినది దీనికి సంబంధించి మొక్కలని హెచ్ఎండిఏ ద్వారా ఉచితంగా తెప్పించుకోవడం జరిగినది సొంత నర్సరీ పెంచుకోవడం వల్ల ఇకపై మున్సిపాలిటీ బయట నుంచి మొక్కలు కొనుక్కోవాల్సిన అవసరం లేకుండా ఈ కొత్త నర్సరీ ఎస్టాబ్లిష్మెంట్ చేయడం జరిగింది దీనికి సంబంధించి ఎటువంటి ఓపెనింగ్ ఇనాగరేషన్ జరగలేదు కాబట్టి పని మొదలు పెట్టడం జరిగింది. ఎన్నికల ప్రవర్తన నియామాళి ఉండటం వల్ల ఎటువంటి ఇనాగ్రేషన్స్ లేకపోవడం వల్ల పని మొదలు పెట్టడం జరిగింది రాబోయే వాన కాలం దృష్టిలో ఉంచుకొని బ్యాగులు నింపి వాటిలో సీలింగ్ చేయడం జరిగింది.ఆఫీసర్స్ వెహికల్స్ కి సరైన బ్లాక్ బుక్ మైంటైన్ చేయకపోవడం కారణంగా ఆ బిల్లుని వెనక్కి పంపించడం జరిగింది ఈఈకి ఆ కాంట్రాక్ట్ ని రద్దు పరచవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. %శ్రీ% 2 మందిఎవరైతే ఉన్నారో వారికి ఆర్డర్స్ రెడీ చేయాలని ఆదేశించడం జరిగినది. ఆఫీస్ మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం కారణంగా వివిధ రకమైన కంప్లైంట్స్ దృష్టికి వచ్చిన కారణంగా ఈపీఎఫ్ రూల్స్ ప్రకారం పేమెంట్ చేయకపోవడం కారణంగా ఆ కాంట్రాక్ట్ ని రద్దు పరుస్తూ కొత్త టెండర్ ని ఓపెన్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగినది.

# సకాలంలో వేతనాలు విడుదల చేయాలి

**- ఎస్ఆర్డిఎస్ ఉద్యోగుల వినతి పత్రం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ఎస్ ఆర్ డి ఎస్ ఉద్యోగులు పే స్కేల్ పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని కోరుతూ ఎంపీడీవో అన్నపూర్ణ కు శుక్రవారం వినతి పవిత్రం అందించారు. గత కొంతకాలంగా వేతనాలు ఆలస్యంగా వస్తున్నాయని స్కూల్ ఫీజులు, ఇంటి ఆసరాలు కరెంట్ బిల్లు పాల బిల్లు నిత్యవసర వస్తువులకు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఆఫీస్ కి వెళ్లేందుకు రవాణా ఖర్చులకు కూడా లేకుండా ఇబ్బందులు పడుతున్నామని వినతిపత్రంలో పేర్కొంటూ మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన తమ డిమాండ్లను నెరవేర్చకుంటే సమ్మెకు వెళ్లేందుకు కూడా వెనుకాడ బొమని హెచ్చరిస్తూ తమకు రావలసిన వేతనాలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విజయ్, ఈసీ జావిద్ ఖాన్, రవి, ప్రవీణ్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, సుహాసిని, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

-ప్రమాదానికి గురైన వ్యవసాయ కూలీల ట్రాక్టర్
-ఒకరి మృతి -ముగ్గురి పరిస్థితి ఆందోళనకరం
-పదిమందికి తీవ్ర గాయాలు - ఆరుగురికి స్వల్ప గాయాలు
-ఓవర్ టేక్ చేయబోయిపోతుండగా ప్రమాదం
-డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం
-సంఘటన స్థలంలో బంధువుల రోదన మిన్నంటింది
-క్షతగాత్రులు అందరూ బోనకల్ కూలీలు, బంధువులే






**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**

పొట్టకూటి కోసం ఆంధ్ర ప్రాంతానికి ట్రాక్టర్ మీద 25 మంది కూలీలు వెళుతున్నారు. అయితే ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం ప్రమాదానికి కారణం కావడంతో 25 కుటుంబాలు ప్రమాదంలో గాయపడ్డారు. ఇందులో ఒకరు అక్కడికక్కడే మృతి చెందింది. ముగ్గురికి పరిస్థితి ఆందోళనకారంగా ఉంది. పదిమందికి తీవ్ర గాయాలు కాగా 10 స్వల్ప గాయాలు అయిన సంఘటన మండల కేంద్రంలోని వైరా - జగ్గయ్యపేట ప్రధాన రహదారిలోనే సాగర్ కాలువ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..బోనకల్ గ్రామానికి చెందిన 25 మంది వ్యవసాయ కూలీలు ఆంధ్ర ప్రాంతంలోనే ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండల కేంద్రానికి చెందిన రైతుకు మిర్చి పనుల కోసం రైతు పంపించిన ట్రాక్టర్ లో వెళ్తున్నారు. బోనకల్ గ్రామం దాటగానే సాగర్ కాలువ సమీపంలో వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ ముందుగా వెళుతున్న ఓ వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోగా ఎదురుగా లారీ వస్తుండటంతో ఒక్కసారిగా డ్రైవర్ కంగుతున్నాడు. దీంతో ట్రాక్టర్ రోడ్డు పక్కనే గల లోయలో బోల్తా పడింది. కూలీలు ఉన్న ట్రక్ బోల్తా పడటంతో యార్లగడ్డ వరమ్మ, ఆత్మకూరి లక్ష్మీదేవి, లింగనబోయిన నాగమణి, మరీదు ధనలక్ష్మి ట్రక్కు కింద పడ్డారు. మిగిలిన 16 మంది కూలీలు ఆ పక్కనే నీటి గుంతలో పడ్డారు. ట్రక్కు కిందపడిన యార్లగడ్డ వరమ్మ( 60) అక్కడకక్కడే మృతి చెందింది. ఆత్మకూరు లక్ష్మీదేవి, లింగనబోయిన నాగమణి, మరీదు ధనలక్ష్మి లకు అత్యంత తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు, పొలాలలో ఉన్న రైతులు బోల్తా పడిన ట్రక్కును పైకి లేపారు. మిగిలిన 16 మంది నీటి గుంతలోనే పడి ఉన్నారు. వారందరినీ స్థానికులు బయటకు తీశారు. వీరిలో మరీదు పద్మ, గాలి కృష్ణవేణి, నిమ్మగడ్డ సుబ్బమ్మ, మొర్ల మహాలక్ష్మి, మరీదు శైలజ, మోర్ల నారాయణ మ్మ, లింగం సుశీల, పసల త్రివేణి, పెద్ద గౌండ్ల వెంకటరమణ, మరీదు సత్యం, జామిలి లకు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన విషయం తెలుసుకున్న బోనకల్ గ్రామస్తులు పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కాపాడేందుకు ప్రయత్నాలు చేశారు. ఎస్సై కడగండ్ల మధుబాబు తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ వెంటనే ట్రక్కు కింద పడి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్న వారిని ముందుగా 108 లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని ట్రాలీ ఆటో, మరో మూడు 108 వాహనాలలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై సంఘటన స్థలంలో ఉండి సహాయక చర్యలు చేపట్టారు. సంఘటన స్థలము వద్ద పరిస్థితి అతి భయంకరంగా




ఉండటంతో వాహనాలు దాదాపు గంట పాటు నిలిచిపోయాయి. ఈ ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే ట్రాక్టర్ డ్రైవర్ పరారయ్యాడు. ఆత్మకూరు లక్ష్మీదేవి, నిమ్మగడ్డ సుబ్బమ్మ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వైద్యులు హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు. మిగిలిన వారందరూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య చికిత్స పొందుతున్నారు. ఖమ్మంలో క్షతగాత్రులను వైరా ఏసిపి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ మధిర సిఐ దొంగరి మధు ఎస్ఐ కడగండ్ల మధుబాబు పరామర్శించారు. వరమ్మ మృతదేహానికి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులు వరమ్మ మృతదేహాన్ని స్వగ్రామం తరలించారు. ఈ సంఘటనతో బోనకల్ గ్రామం లో విషాదఛాయలు అలుముకొని ఉంది. మృతి చెందిన గాయాలు పాలైన అందరూ కూడా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావటంతో పాటు బంధువులు కూడా కావడం విశేషం.

# ప్రతి వాహన డ్రైవరు రోడ్డు భద్రత పాటించాలి

-సత్తుపల్లిలో రోడ్డు భద్రత అవగాహన ప్రదర్శన.
-ముగిసిన రోడ్డు భద్రత మాసోత్సవాలు.





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

రోడ్డు భద్రత అందరి బాధ్యతగా భావించి సమాజంలోని ప్రతి వాహన డ్రైవర్ తమ వంతు బాధ్యతగా ఈ నియమాలు పాటించాలని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే.ఎన్. శ్రీనివాస రావు అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగ ంగా జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో "జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు" జరిగాయి. శనివారం సత్తుపల్లిలో పెద్ద ఎత్తున ముగింపు కార్యక్రమం జరిగింది. రవాణా శాఖ ,పోలీస్, ఆర్టీసీ , గంగారం 15వ బెటాలియన్ పోలీసులు, ప్రైవేట్ పాఠశాలల యాజమా న్యాలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు భద్రత నినా దాలతో బస్టాండ్ సెంటర్ నుంచి పాత సెంటర్ వరకు ఈ ర్యాలీ జరిగి ంది. బస్టాండ్ సెంటర్లో విద్యార్థులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎం వి ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు అమలు అనేది రవాణా , పోలీస్ శాఖల బాధ్యత మాత్రమే కాదని సమాజంలోని ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.ప్రయాణంలో మనం చేసే తప్పులతో మన జీవితాలు, కుటుంబాలు నష్టపోకూడదని సూచించారు..సత్తుపల్లి ఎస్సై రఘు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు.సహాయం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని పేర్కొన్నారు.18 సంవత్స రాలు నిండిన వారు మాత్రమే లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల సంఘజిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, ఆ సంఘ సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... వాహనం నడిపేట వ్యుడు తమ జాగ్రత్తతో పాటు ఎదుటివారి అజాగ్రత్తను కూడా అంచనా వేయాలని సూచి ంచారు.

పోలీస్ బెటాలియన్ అధికారులు భాస్కర్, సునీల్ కుమార్ , తిరుపతి మాట్లాడుతూ సెల్ఫోన్లో మాట్లాడుతూ, పర ధ్యాసలో అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ.**

రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగల పౌరునిగా ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరిస్తానని, ప్రమాదాలకు పాల్పడకుండా వాహనాలు నడుపుతానని, అవగాహన రాహిత్యంతో, అతివేగంగా, జాగ్రత్తగా వాహనం నడపనని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

## నర్సింగ్ కళాశాలలో వివిధ పోస్టులకు తుది మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి, 2 లోగా అందించాలి ....

-నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్న

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నర్సింగ్ కళాశాల, పాలేరులో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి రూపొందించిన తుది మెరిట్ జాబితాపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అందించాలని పాలేరు నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పాలేరు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అవుట్ సోర్సింగ్ ఆధారంగా ఖాళీగా ఉన్న వివిధ కేటగిరీల పోస్టుల భర్తీ కోసం డిసెంబర్ 7 నుంచి 14 వరకు దరఖాస్తులు ఆహ్వానించామని, ఆ దరఖాస్తుల నుంచి మెరిట్ ఆధారంగా తాత్కాలిక జాబితాను ఖమ్మం కలెక్టర్ కార్యాలయ వెబ్ సైట్ నందు ప్రదర్శించి, జనవరి 25 నుంచి 28 వరకు అభ్యంతరాలను స్వీకరించామని తెలిపారు.తాత్కాలిక మెరిట్ జాబితాపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, తుది మెరిట్ జాబితాను సిద్ధం చేసి ఖమ్మం జిల్లా వెబ్ సైట్ https://www.khammam.telangana .gov.in నందు ప్రదర్శించినట్లు, అభ్యంతరాలు ఏవైనా ఉంటే ఫిబ్రవరి, 2 సాయంత్రం 4.00 గంటల లోపు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, పాలేరు, ఖమ్మంలో సమర్పించాలని నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్న ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్గా నరసింహ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి మునిసిపల్ కమిష నర్ గా నరసింహ శుక్రవారం బా ధ్యతలు స్వీకరించారు. సీడీ ఎంఏలో వెయిటింగ్ లో ఉన్న ఆయన సత్తుపల్లికి రాగా గత ఏడాది ఫిబ్రవరి 15న కమిషనర్ గా చేరిన మందా రవిబాబు వనపర్తి జిల్లా అమరచింత మునిసిపాలిటీకి బదిలీపై వెళ్లారు. నరసింహ పరకాల, గద్వాల, జనగాం మునిసిపాలిటీలలో కమిషనర్ గా పనిచేశారు. సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి మాత ఆత్మార్పణం దినోత్సవం సందర్భంగా నటరాజ్ సెంటర్ అపోలో మెడికల్ దగ్గర నుండి లలిత పరమేశ్వరి అమ్మవారి గుడి దాకా పల్లకిలో అమ్మవారిని పాటలతో కీర్తనలతో అనేకమంది వాసవి అమ్మవారి సేవాదళ్ సభ్యులచే ఊరేగింపుగా నిర్వహించారు. అక్కడ గుడిలో ఉన్న పంచలోహ వాసవి మాత అమ్మవారికి వేద పండితులు చైతన్య శర్మ ఆధ్వర్యంలో అభిషేకములు పూజలు అష్టోత్తరములు జరిపించారు. ఆర్యవైశ్యుల కులదైవం వాసవి అమ్మవారు ఆత్మగౌరవానికి ప్రత్యేకగా ఆదిపరాశక్తిగా అవతరించి హోమగుండమును ఏర్పాటు చేసుకొని ఆత్మార్పణం చేసుకోని ఆర్యవైశ్యులకు కులదైవం వాసవి మాతగా అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఆర్యవైశ్య మండల అధ్యక్షులు, వాసవి క్లబ్ నాయకులు చలవాది ప్రకాష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, ఉభయ జిల్లాల వాసవి క్లబ్స్ ఉప గవర్నర్ ధారా నరసింహారావు, వాసవి క్లబ్ బాధ్యులు ప్రెసిడెంట్ సంక సర్వేశ్ ,వాసవి వనితక్లబ్ అధ్యక్షురాలు సంక రమ, గుబ్బ దుర్గ, అరవపల్లి శ్రీలక్ష్మి, దేవి ప్రసాద్, కొప్పరపు రాము, పెండ్యాలసతీష్, బచ్చు శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు తాటికొండ సురేష్, పద్మ,అరవపల్లి వెంకటేశ్వరరావు, అరవింద్, ప్రదీప్, అపోలో ప్రకాష్ వంకదారఇందిరా, కొప్పరపు సౌజన్య,తాటిపల్లి దీప్తి,తాటికొండ స్వప్న, రాధిక, వాసవి అనేకమంది మహిళా భక్తులు భక్తులు పాల్గొన్నారు.

## ఉడ్ బాల్ పోటీలో జాతీయ స్థాయి జట్టుకు ఎంపికైన గూడెం క్రీడాకారుడు





**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు లో జరిగిన ఉడ్ బాల్ పోటీలో కొత్తగూడెం పట్టణానికి చెందిన క్రీడాకారుడు ఆర్ .జేశ్వంత్ ప్రతిభ చాటి జాతీయ జట్టుకు ఎంపికయ్యారు.. ఈ నెల 28,29 తేదీలలో కర్నూల్ లో జరిగిన పోటీలకు రాష్ట్ర జట్టు పాల్గొంది.కంబైన్డ్ టీం లో రాష్ట్ర జట్టు క్రీడాకారులు ప్రతిభ చాటి విజయం సాధించి స్వర్ణ పతకం సాధించారు.ఈ పోటీల్లో ప్రతిభ చాటిన కొత్తగూడెం క్రీడాకారుడు ఆర్.జెశ్వంత్ జాతీయ స్థాయి ఉడ్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. మార్చ్ 22 నుండి 26 వరకు నాగపూర్‌లో జరగనున్న జాతీయ స్థాయీ పోటీలలో పాల్గొననున్నాడు. జాతీయ జట్టుకు ఎంపికైన ఆర్ జేశ్వంత్ ను ఉడ్ బాల్ రాష్ట్ర కోచ్ సిరంజి ఫని కుమార్, అసోసియేషన్ ప్రెసిడెంట్ కే . ఆదర్ష్, తోటి క్రీడాకారులు అభినందించారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రుగొండ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు పద్మనాభుని కృష్ణారావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు దారా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించింది పిఆర్ టియు

### పిఆర్ టియు తోనే ఉద్యోగ హక్కుల సాధన

### వరంగల్,ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల అభ్యర్థన

### మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పింగళి శ్రీపాల్ రెడ్డి మనవి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్(పిఆర్ టియు టిఎస్) రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి పిఆర్ టియు సంఘ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో పిఆర్ టియు టిఎస్ అభ్యర్థి అయిన తనను ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతొ గెలిపించాలని కోరారు.పంచాయతీరాజ్ ఉపాధ్యాయునిగా నియామకం పొంది, ఎలాంటి సౌకర్యాలు లేని సమయంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల ఆత్మగౌరవ నినాదంతో పిఆర్ టియు సంఘాన్ని స్థాపింప చేసామన్నారు. నాటి నుంచి ఉపాధ్యాయ ఉద్యోగుల అనేక సమస్యలపై పోరాటం చేసిందని, తద్వారా పిఆర్ టియు టిఎస్ ఆధ్వర్యంలో వివిధ పిఆర్సి ల ద్వారా ఫిట్మెంట్ సాధించి, గొప్ప వేతనాలు ఇప్పించి ఉపాధ్యాయుల జీవన ప్రమాణ స్థాయిని పెంచిందన్నారు. మహిళా ఉపాధ్యాయినులకు అదనపు క్యాజువల్ లీవులు నాటి ముఖ్యమంత్రిని పిఆర్ టియు కౌన్సిల్ సమావేశాలకు ఆహ్వానించి ప్రకటింపచేయించామని,ఉపాధ్యాయులు 13 రోజులు సమ్మె చేసినా, అప్రెంటిస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వని సందర్భంలో పిఆర్ టియు విద్యా సదస్సు నిర్వహించి లక్షమంది ఉపాధ్యాయుల సమక్షంలో నాటి ముఖ్యమంత్రి చేత విడుదల చేయించి అప్రెంటీస్ టీచర్లకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు, 13 రోజుల సమ్మె కాలానికి జీతం ఇప్పించిన ఘనత పిఆర్ టియు సంఘానిదాన్నారు.అదే విధంగా ఒకేషనల్ టీచర్లను రెగ్యులరైజ్డ్ చేయించి,కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సిపియస్) విధానాన్ని రద్దుపరచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరింపచేసి,కేంద్ర ప్రభుత్వం జారీచేసిన 57/4,57/5 మెమోలను అనుసరించి 2003 డియస్సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయుట 317 జీవో ద్వారా ఇతర జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న స్పౌజ్,మెడికల్ గ్రౌండ్,మ్యూచువల్ బదిలీలు చేపట్టే విధంగా కృషి చేసిన ఘనత పిఆర్ టియు దని తెలిపారు.ఉపాధ్యాయులను వారి స్థానికత ఆధారంగా వారి స్వంత జిల్లాలకు పంపించేందుకు కృషి, ఉపాధ్యాయులకు నూతన హెల్త్ స్కీం ద్వారా గరిష్ఠ పరిమితి లేకుండా అన్ని ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రులలో హెల్త్ కార్డుల ద్వారా ఉచిత చికిత్స అందేలా కృషి చేశామని, అదే విధంగా ఎయిడెడ్, మోడల్, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వర్తింపచేయడంలో సఫలీకృతులయ్యామన్నారు.పెండింగ్లో వున్న డిఏ,ఉపాధ్యాయుల వేతన,మెడికల్, జి పి ఎఫ్ టిఎస్ జిఎల్ఎల్ లోన్లు, ఫైనల్ పేమెంట్, రిటైర్డ్ ఉపాధ్యాయుల అన్ని రకాల ఆర్థిక బిల్లులు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి చెల్లించే విధంగా పిఆర్ టియు కృషి చేసిందన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగుల హక్కుల సాధన కొరకు పిఆర్టియు ఎనలేని కృషి చేసిందని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని హక్కులు సాధించేందుకు కృషి చేస్తామన్నారు.త్వరలో జరబోతున్న వరంగల్,నల్లగొండ,ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో పిఆర్టియు అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజారిటీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అధ్యాపక,ఉపాధ్యాయులను పింగళి శ్రీపాల్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బి రవి,సంఘం మండల అధ్యక్షులు ప్రభాకర్, డివి సుబ్బారావు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు మునిర్



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** 6 గ్యారంటీలు, 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజులు అవుతున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని బి ఆర్ఎస్ పార్టీ మైనార్టీ జిల్లా నాయకులు షేక్ మునిర్ పాషా విమర్శించారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ సభలు పెట్టి ప్రజలను మభ్య పెడుతున్నారని, ప్రశ్నించిన ప్రజలను, బి ఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరీలో నిజమైన లబ్ధిదారులకు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పథకాల మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విధి విధానాలను పాటించడం లేదని ఫలితంగా అర్హులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.పథకాలను అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు దగ్గరగా ఉన్న బంధు వర్గాలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని నిజమైన లబ్దిదారులకు పథకాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హత కలిగిన నిరుపేదలు ఉన్నప్పటికీని సంక్షేమ పథకాలను అధికారులు ఎంపిక చేయటంలో అవకతవకలు జరిగితే తక్షణమే వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ప్రజా ఉద్యమాలను పాట రూపంలో ఊపిరి పోసిన వీరుడు గద్దర్





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజా ఉద్యమాలను తన మాట పాటల ద్వారా ఊపిరి పోసిన మహానీయుడు గద్దర్ అని అంబేద్కర్ యూత్ నాయకులు అన్నారు. శుక్రవారం గద్దర్ జయంతిని పురస్కరించుకొని చంద్రగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ మాల మహానాడు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రామిక కూలీలతో మమేకమై ఎన్నో ప్రజా ఉద్యమాలు తన మాట పాటలతో నడిపి ప్రజల హక్కులను పొందేందుకు ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. ఉద్యమాలకు తన మాట పాటల ద్వారా ఊపిరి నింపిన విప్లవకారుడుగా గొప్ప పేరు గావించారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉద్యమం సమయంలో దళిత బహుజనులను తన పాటతో ఏకం చేసి స్వరాష్ట్రం సాధించుకోవడంలో కూడా ఆయన కృషి అమోఘం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముఖ్యంగా అమ్మ తెలంగాణమి ఆకలి కేకల గానమా, పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా, గంగమ్మ గంగమ్మ, కవి, వ్యాసకర్తగా ఉపన్యాసకుడిగా భారత దేశ చరిత్రలో మిగిలిపోయిన వ్యక్తి గద్దర్ అని, అలాంటి వ్యక్తి జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగబాబు, బాలకృష్ణ, బడుగు శంకర్, దాసరి రామారావు, రాయి రాజా, తలారి నాగరాజు, బడుగు సీతారాములు, పిల్లి నాగార్జున, బర్ల ప్రభాకర్, బేతి ప్రేమ్ దాస్, తలారి అరవింద్, బడుగు గణేష్, కొండ వంశీ, బేతి విష్ణు, అల్లి సుజాత, బడుగు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 2న తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా

### టీపీజీ పీడ బ్ల్యూ యూ జిల్లా కార్యదర్శి ఎదులాపురం. గోపాలరావు




పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– ఫిబ్రవరి 2వ తేదీన పాల్వంచ లో జరుగుతున్న తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ (టీపీజీపీడబ్ల్యూయు) జిల్లా 2వ మహాసభలను జయప్రదం చెయ్యాలని టియుసిఐ అనుబంధ టిపిజిపిడబ్ల్యూయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదుల పురం గోపాలరావు, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం పాల్వంచ కేంద్రంలోని టియుసిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రం లోని 12,769 గ్రామపంచాయతీల్లో 60 వేలమంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. 2021 సంవత్సరం పిఆర్సీ నివేదిక ప్రకారం అన్నిరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ముప్పై శాతం పిటిమెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 60 ను విడుదల చేసిందని వారు తెలిపారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలలో విధులు నిర్వహిస్తున్న నైపుణ్యం కలిగిన వారికి 24,500, సెమిస్కిల్డ్, అన్ స్కిల్డ్ పారిశుధ్య కార్మికులకు 22,100, రూ 18వేలు వేతనాలను అమలు చేసారని వెల్లడించారు. గ్రామ పంచాయితీల్లో జీవో 60 అమలు చేయం పోవడంతో నెలకు రూ 9,500 ల వేతనం ఇస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులందరినీ ఆన్లైన్లో నమోదు చేసి వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ మహాసభలకు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, యాకుబ్ షావలి,హాజరౌతారన్నారని తెలిపారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచా యతీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పారిశుధ్య కార్మికులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వేల్పుల రమేష్, రాయల సిద్ధు, నీలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాసాని ఐలయ్య జ్ఞాపకార్థం నిత్యావసర వస్తువులు పంపిణీ





కాసాని చిరకాల మిత్రుడు కోదమసింహం పాండురంగ చార్యులు

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– సిపిఎం సీనియర్ రాష్ట్ర నాయకులు స్వర్గీయ కాసాని ఐలయ్య మరణించిన సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం రామవరం, ప్రశాంతి నగర్, ఎస్సిబి నగర్ లోని పేదలకు కాసాని చిరకాల మిత్రుడు కోదమసింహం పాండురంగ చార్యులున శుక్రవారం నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కొదమసింహం మాట్లాడుతూ కాసాని ఐలయ్య మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా వేరువేరు పార్టీలు అయినప్పటికీ ఐలయ్య తో కలిసి అనేక పోరాటాలు పాల్గొని జైలుకు సైతం వెళ్లానని ఆయన గుర్తు చేశారు. కొత్తగూడెంలో జరిపిన ఇళ్ల స్థలాల పోరాటంలో ఐలయ్యతో ప్రత్యక్షంగా పాల్గొని పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు ఐలయ్య వెంట ఉన్నానని అతనితో పాటే జైలుకు కూడా వెళ్లానని గుర్తు చేశారు. కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ పేరుతో ఐలయ్య తాను కలిసి అనేక ఉద్యమాలు నిర్వహించామని తెలియజేశారు. నిరంతరం ప్రజల కోసం పరితపించే వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. భవిష్యత్తులో ఐలయ్య మిత్రుడిగా ఆయన జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేయాలి






### ప్రైవేట్,కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలి

### పి వై ఎల్ - పిఓడబ్ల్యు డిమాండ్

### డీఎంహెచ్ ఓ కార్యాలయాన్ని ముట్టడించిన పివైఎల్ పి.ఓ డబ్ల్యు సంఘాలు

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎంహెచ్ఓ కార్యాలయాన్ని ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో శు క్రవారం ముట్టడించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు.దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్ట్ల పేరుతో,మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని,అలాగే హెల్త్ ఇన్సూరెన్స్లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు.డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియాపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్స్ ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్స్ పోస్టులు భర్తీ చేయాలని, హాస్పిటల్స్ లో అన్నిరకాల వైద్య పరీక్షల సౌకర్యం కల్పించాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని, జిల్లా హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టాలని వైద్య సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున రెండు సంఘాలను ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు,పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష,కార్యదర్శి వై సావిత్రి,కచ్చల కల్పన ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధారావత్ దేవా,కోర్స రామకృష్ణ, రెండు సంఘాల జిల్లా కమిటీ సభ్యులు పూనెం మంగయ్య, బడిస లక్ష్మణరావు,టీ దుర్గ నుప సరోజినీ,కల్లూరి పద్మ, ముత్తక్క, బాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో బీసీ సంఘాన్ని బలోపేతం చేయాలి : బీసీ సంఘ నేతలు



కొత్తగూడెంసింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణిలో బీసీ సంఘాన్ని బలోపేతం చేయాలని బీసీ సంఘ నేతలు కోరారు. శు క్రవారం పట్టణంలోని జేవియర్ క్లబ్ లో బీసీ సంఘ నేతలు నాగేశ్వరరావు , కూసన వీరభద్రం,కాపు కృష్ణ, రమేష్,శంకర్ ఆధ్వర్యంలో మంచిర్యాలలో జరిగిన సింగరేణి బీసీ సంఘ సమావేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో బీసీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 11 లైజనింగ్ కార్యాలయాలలో బిసి సంఘాన్ని ఏర్పాటుచేసి బలోపేతం చేయాలని వారు సన్నాహక సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు సకినాల సమ్మయ్య, బి. రాజేశ్వరరావు, సాంబమూర్తి, మహేష్, ఎన్. శ్రీనివాస్, ఈ. శ్రీనివాస్, బిక్షపతి, సంజీవరావు, నరసింహ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పర్యటన



కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ కాంగ్రెస్ లీగల్ సేల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటిస్తారని లీగల్ సెల్ వైస్ చైర్మన్ బి. సంజయ్ కుమార్ తెలిపారు తెలిపారు.మొదట భద్రాచలం వెళ్లి అక్కడ న్యాయవాదులతో భేటీ అయిన తర్వాత, కొత్తగూడెం చేరుకుంటారని, కొత్తగూడెం లో న్యాయవాదుల తో ఇష్టా గోష్టి సమావేశం తర్వాత ఖమ్మం జిల్లా పర్యటన కు వెళతారని ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిబిరం



కొత్తగూడెంసింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియాలోని నూతనంగా ఆధునికరించిన రుద్రంపూర్ ప్రగతి వనం పార్క్లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిబిరం ఏర్పాటు చేసినట్లు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పత్రికా ప్రకటనలో తెలియజేసారు.యోగ నేర్చుకొనుటకు ఆసక్తిగల ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంత ప్రజలు కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ లో సంప్రదించి వారి పేరులు నమోదు చేసుకోగలరని జీఎం తెలియజేసారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని యోగా ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా జీవించొచ్చని అలాగే యోగ చేయడం ద్వారా అనేక అనారోగ్య రుగ్మతలను తొలగిపోతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ఉచిత యోగ శిబిరం ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభం అవుతుందన్నారు.

## ఆర్.సి,జి.ఎం శ్రీనివాసరావు ను సన్మానించిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్ కార్పొరేట్ లో వెల్ఫేర్, ఆర్.సి,జి.ఎం గా విధులు నిర్వహిస్తూ శు క్రవారం పదవి విరమణ చేయుచున్న కె.శ్రీనివాసరావు ను హెడ్ ఆఫీస్ లోని వారి కార్యాలయంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వెల్ఫేర్ ఆఫీసర్గా ఉద్యోగాన్ని ప్రారంభించి, జి.ఎం, వెల్ఫేర్, ఆర్.సి గా కార్పొరేట్ లో పదవి విరమణ చేయుచున్న సందర్భంగా వారికి అభినందనలతో పాటు ఆరోగ్యం మంచిగా ఉండాలని ఆకాంక్షించారు. ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కె.శ్రీనివాస్ రావు లు అభినందనల తోపాటు ఆయురారోగ్యాలు ఉండాలని దేవుని కోరుతున్నామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఐటి జిఎం హరి శంకర్, ఎజిఎం మెయిన్ వర్క్ షాప్ రాజీవ్ కుమార్, ఆఫీస్ సిబ్బంది వరప్రసాద్, శ్రీనివాస్, పాస్ నైట్, కోటేశ్వరరావు,ట్రెజరర్ బీముడు, సెంట్రల్ కమిటీ మెంబర్స్ విప్లవ రెడ్డి, కాసర్ల సమ్మయ్య, ఫిట్ కార్యదర్శులు,ఎం.డి సత్తార్ పాష,శనిగరపు కుమార్, కే నట్రాజ్, డి శంకర్ బాబు, ఐఎన్టియుసి నాయకులు కలవల శ్రీనివాస్, సీతారామరాజు, యాకుబుద్దీన్, బాబుదిన్, కొప్పుల కుమార్, భాను కమల్, భరత్, చందులాల్, అథర్ శ్రీనివాసరావు ఎస్. ప్రభాకర్, కే కుమార్, సంజయ్, అల్తాఫ్, కాంపల్లి శ్రీనివాస్, ఐఎన్టియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేయండి



**-పదవీకాలం ముగిసినా ప్రజాసేవలో భాగస్వాములు కావాలి.**
**-రాబోయే కాలంలో ప్రజాసేవలో ఉంటూ మరెన్నో పదవులు సాధించాలని కోరుకుంటున్నా.**
**-వీడ్కోలు సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

పదవీకాలం ముగిసినా మీ అందరూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలి. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషిచేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు.సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్ లు ఐదేళ్ల పాలన గడువును ముగించుకున్న సందర్భంగా శుక్రవారం నాడు స్థానిక మాధురి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా గడిచిన ఐదు సంవత్సరాల్లో ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించి నందుకు ఛైర్మన్ కూసంపూడి మహేష్?, కౌన్సిలర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సండ్ర గారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఛైర్మన్ కూసంపూడి మహేష్, పాలకవర్గ సభ్యులు ఐదేళ్లుగా నిరంతరం కృషి చేశారు. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ , మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ఐదేళ్లలో రూ.125కోట్ల మంజూరు చేశారని. ఐదేళ్లలో రూ.125కోట్లతో సత్తుపల్లి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని. రాజీవ్ నగర్ లో బస్తీ దవాఖానా ఏర్పాటుచేసి రూ.3.20కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టామన్నారు. అన్ని వార్డులలో రూ.35.50 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించామని, ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.4.50 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో నిర్మాణం నిలిచిపోయిన మునిసిపల్ ఆఫీస్ భవనం అత్యాధునిక వసతులతో రూ.3.15 కోట్లతో నిర్మించి ప్రారంభింజేసినట్లు చెప్పారు. మునిసిపల్ ప్రాంగణంలో రూ.12 లక్షల వ్యయంతో జాతీయ జెండాను ఏర్పాటు, మన జాతీయ చిహ్నం నాలుగు సింహాల బొమ్మలు రూ.9 లక్షలతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అంబేద్కర్ సర్కిల్ ను రూ.34లక్షల వ్యయంతో ఆధునీకరించి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. వేంసూర్ రోడ్డులో షాదీఖానా నిర్మాణానికి రూ.2 కోట్లు, అంబేద్కర్ ఆడిటోరియానికి రూ.2.65 కోట్లు, ఆధునిక దోబీఘాట్ నిర్మాణానికి రూ.2.70కోట్లు, వివేకానంద సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ భవన నిర్మాణం కోసం రూ.30లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.36 కోట్లు మంజూరు చేశారని, నిర్మాణం పూర్తి అయ్యిందన్నారు. సత్తుపల్లికి నర్సింగ్ కళాశాలను మంజూరు చేయించారని తెలిపారు. 350 ఎకరాలలో అర్బన్ పార్క్ నిర్మాణం చేశామని, వేశ్య కాంతల చెరువు ఆధునీకరణకు రూ.3కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. సత్తుపల్లి మునిసిపాలిటీ అభివృద్ధికి సహకరించిన పట్టణ ప్రజలు, పాలక వర్గ సభ్యులు, కో-ఆప్షన్ మెంబర్లకు కృతజ్ఞతలు తెలిపారు.పదవితో సంబంధం లేకుండా ప్రజాసేవలో నిరంతరం కృషి చేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభించి తగిన పదవులు వరిస్తాయి. రాబోయే కాలంలో ప్రజాసేవలో ఉంటూ మరెన్నో పదవులు సాధించాలని కోరుకుంటున్నా అని అన్నారు. అనంతరం ఒక్కొక్కరు కౌన్సిలర్ కు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఐదేళ్ల కాలంలో ప్రజలకు సుపరిపాలన అందించినందుకు ఆయన వారిని అభినందించారు..

# డాక్టరేట్ పొందిన భట్టు బ్రదర్స్‌కి ఘన సన్మానం

**-సేవలు కొనియాడిన గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, విదా ్యర్థులువిద్యార్థులు కష్టపడి కాకుండా... ఇష్టపడి చదవాలి విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపు**
**- డాక్టర్ భట్టు వెంకన్న, డాక్టర్ భట్టు నాగేశ్వరరావు పిలుపు**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి డాక్టర్ భట్టు వెంకన్న, భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ హైదరాబాద్ సభ్యులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావులను గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘన శుక్రవారం ఘనంగా సత్కరించారు.గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాలు నాయక్ ఆహ్వానం మేరకు విచ్చేసి మోటివేషనల్ స్పీచ్ ను డాక్టర్స్ వి ఎన్ బ్రదర్స్ అందిం చారు.సమాజంలో జరుగు తున్న రుగ్మతలపై తమదైన శైలిలో భట్టు వెంకన్న బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై బాల్య వివాహ నిర్మూలనకై గిరిజన తండాలలో నిరుపేదరికం లో పిల్లలను చదివించలేని స్థితిగతులపై హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చదువుతున్న నిరుపేద గిరిజన బాలబాలికల హాస్టల్ సౌకర్యంకై ఆయా ప్రభుత్వాల తో 12 సంవత్సరాలు న్యాయపోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ద్వారా గిరిజన పిల్లలకు హాస్టల్ నిర్మించాలని న్యాయం పొంది నా సేవకుడు డా,,"భట్టు వెంకన్న.అంతేకాకుండా దేశ సేవలో అహర్నిశలు కృషి చేస్తున్న వీర జవానుల గాథలపై .ఆధ్యాత్మిక రంగంలో భక్తులను చైతన్యం పరచడంపై కలుషిత వాతావరణం నివారణకై కరోనా మహమ్మారి నిర్మూలన పై ఇలా అనేక సమస్యలపై కళాకారులుగా కళా రంగంలో దాదాపుగా నాలుగు వేలకు పైగా పాటల ను రాసి ఎన్నో అవార్డులు రివార్డులు గౌరవ డాక్టరేట్ అందుకున్నా భట్టు వెంకన్నకు వారి సోదరుడు డాక్టర్ భట్టు నాగేశ్వరావు ప్రజా సేవకుడిగా అనాథ బిడ్డలను ఆదుకోవడం వృద్ధాశ్రమాలలో వృద్ధులను తమ వంతు సహాయంగా సేవలు అందించడం పారిశ్రామిక వాడల్లో నివసించే నిరుపేదలకు చలికాలం లో దుప్పట్లు టిఫిన్సు అందించడం నిరుద్యోగులను ప్రైవేట్ పరిశ్రమలలో ఉచిత ఉద్యోగాలు కల్పించడం. అంతేకాకుండా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ హాస్టల్ సమస్యను ఎస్టీ కమిషన్ న్యూఢిల్లీ వారి దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేస్తు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజా సమస్యల నివారణ చేస్తూ ప్రజా సేవకులుగా విశేషమైన సేవలు అందిస్తూ గౌరవ డాక్టరేట్ పొందిన డా "నాగేశ్వరరావు అభినందనీయుడని కొనియాడారు .వీరి సేవలను గుర్తించి భట్టు వెంకన్నకు భారతదేశంలో గుర్తింపు పొందిన గిరిజన ఎన్జీవో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ నుండి జాతీయ కోశాధికారిగా సేవలు అందించే అవకాశాన్ని కల్పించారని ఆ సంస్థ ద్వారా లక్షలాదిమందికి డా "వెంకన్న చేరువయ్యారని అదేవిధంగా వారి సోదరుడు డాక్టర్నాగేశ్వరరావు సేవలను గుర్తించి భారత ప్రభుత్వం హైదరాబాద్,(టి ఏ సి )మెంబర్గా పదవి బాధ్యతలను అప్పగించి లక్షలాది ప్రజలకు సేవలు అందించే అవకాశం కల్పించారని వారి ఇరువురు సోదరుల సేవలను గుర్తించి ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ హైదరాబాద్ తెలంగాణ వారు వారికి విశేషమైన అరుదైన గౌరవ డాక్టరేట్ గౌరవాన్ని ఇవ్వడం యావత్ బంజారా జాతికే గర్వకారణమని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయు డు లాలూ నాయక్ ప్రసంగిస్తూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులను చదువు వైపు శ్రద్ధ ఆసక్తులు కలగజేసే విధంగా మోటివేషనల్ ప్రసంగమును అందించిన డాక్టర్ వెంకన్న కి డాక్టర్ నాగేశ్వరరావు కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రమంతటా అన్ని హాస్టల్స్ స్కూల్లలో తిరిగి విద్యార్థులకు ఇచ్చినటువంటి ఎమోషనల్ స్పీచ్ ను విద్యార్థిని విద్యార్థులందరికీ అందించి చదువు వైపు ప్రేరేపితం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా గిరిజన విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ మేము కూడా ప్రభుత్వ హాస్టల్లో చదువుకొని ఈనాడు ఈ స్థాయికి ఎదిగామంటే అది కేవలం చదువు వల్లే సాధ్యమని చదువు సమాజాన్ని చదివే ఈ దేశ భవిష్యత్తును నిర్మాణం చేస్తుందని మీరందరూ చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని వారి పాటల ద్వారా విద్యార్థులలో ఉత్సాహాన్ని కలిగించారు. డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ మా రోజుల్లో పై కప్పులు లేని బడులు ఉండేవని వర్షం వస్తే కప్పలు పాములు బుసలు కొట్టేవని అలాంటి స్థితిని అధిగమించి చదువుకున్నామని కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో అన్ని విధాల సౌకర్యములు పడక మంచాలు గానీ మంచి ఆర్సీసీ బిల్డింగులు గాని మంచి సౌకర్యంలో ప్రభుత్వం ఇస్తున్నప్పుడు ఈ అవకాశాన్ని మీరు చేయి జార్చుకోకూడదని చదువు గొప్పదనమును విద్యార్థులకు వివరించారు.పిలవగానే ఆశ్రమ పాఠశాలకువచ్చి విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణ పునాదుల్లో చదువుకునే విధంగా వారిలో ఉత్సాహమును ప్రేరణను అందించిన వి యన్ బ్రదర్స ల కు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞత పూర్వక ఘనంగా సత్కరించారు.

# మిర్చి రైతులను ఆదుకోవాలి.. కొండపర్తి డైమండ్



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మిర్చి ధర రోజు రోజుకు తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారనీ రైతులను ఆదుకునే చర్యలు చేపట్టి క్వింటాకు 22 వేలు ధరతో కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శి దొండపాటి.రమేష్,కొండపర్తి.గోవిందరావు విజ్ఞప్తి చేసారు.రైతు సంఘం సమావేశం శుక్రవారం తండు.సోమయ్య అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించారు.సమావేశంలో కొండపర్తి. గోవిందరావు పాల్గొని మాటా్లడుతూ...మిర్చిపంటలకు వైరస్ సోకి దిగుబడి తగ్గిందని పెరిగిన పెట్టుబడితో పండిన పంటకు గిట్టుబాటు ధరలు లేక పంటకు వచ్చిన డబ్బు కూలీలకు సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఏడాది లో క్వింటా కు ధర 22వేలు పైగా వుండాగ ఈ ఏడాది సగానికి సగం ధర పడిపోవడంతో అప్పులు తీరక రైతులు ఆత్మహత్యలు చరణ్యం అటున్నారని ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలని అదే విధంగా 2లక్షల పైబడి వున్న రుణాన్ని చెల్లించిన రైతులకు వెంటనే రుణమాఫీ చేసి ఆదుకోవాలని డైమండ్ చేసారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి.వేంకటేశ్వర్లు ,స్వర్ణ. రమేష్ ,మాచర్ల.నాగభూషణం ,సీతారాములు,యాస.వేంకటేశ్వర్లు, పాపగంటి .సుదర్శన్,బండారు.వెంకన్న,చింతల.ఆదిరెడ్డి,దేరంగుల.లక్ష్మయ్య,నరసింహారావు పాల్గొన్నారు.

# వికలాంగుల సంస్థ సంఘాల నుండి దరఖాస్తులు ఆహ్వానం

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లా వికలాంగుల సంస్థ సంఘాలు నుండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఖమ్మం నందు (2) సంవత్సరము కాల పరిధి కొరకు స్కూటర్, కారు, ఆటో స్టాండ్ నిర్వహించబడుటకు ఆసక్తి గల వికలాంగుల సంఘాల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మెడికల్ సూపరెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి ధరఖాస్తులు ఓక్కంటికి రూ. 5000/- చొప్పున డిమాండ్ డ్రాఫ్ట్ మెడికల్ సూపరింటెండెంట్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పేరున తీసుకొని తేదీ. 31-01-2025 నుండి 07-02-2025 వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రము 5 గంటల వరకు అన్నీ పనిదిన వేళలో తీసుకొవడం జరుగుతుందని, పూర్తి చేసిన దరఖాస్తులు 11-02-2025 తేదీ 5 గంటల లోగా సీల్ కవర్ లో అందజేయాలని కోరారు.

# ఘనంగా ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య, తెలంగాణ ఆవిర్భావ సభ విజయవంతం

## -గర్జించిన జి.చెన్నయ్య, జూపూడి ప్రభాకర్







**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 31 ఖమ్మం నగరం ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ సభ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సంఘం తెలుగు రాష్ట్రాల్లో నూతన వరవడి సృష్టించబోతుందని జూపూడి ప్రభాకర్ ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావం విద్యార్థి లోకానికి శుభ సూచకం అని దిగంబర్ కాంబ్లీ అభివర్ణించారు ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లో గల రామకృష్ణ ఫంక్షన్ హాల్ అంబేద్కర్ సభా ప్రాంగణంలో ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి పణితి రమేష్ బాబు అధ్యక్షత వహించగా మాల విద్యార్థి సంఘ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనమండలి సభ్యులు జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జూపూడి ప్రభాకర్ రావు, జాతీయ మాల మహానాడు అధ్యక్షులు గండమల్ల చెన్నయ్య, సమతా సైనిక్ దళ్ భారతదేశ ఉపాధ్యక్షులు దిగంబర్ కాంబ్లీ ముఖ్యులుగా హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనమండలి సభ్యుడు జూపూడి ప్రభాకర్ రావు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలకు విద్యార్థి సంఘాలు ఉన్నప్పటికీ జాతిని మేల్కొల్పే భాగంలో మాల విద్యార్థులు హాస్టల్లో గురుకులాల్లో చదువుకున్న వారు ఎవరైతే ఉన్నారో వారు గొప్ప ఆలోచన తోటి వారి యొక్క ఆలోచనలో నుంచి పుట్టినటువంటి ఈ ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తెలుగు రాష్ట్రాలలో వారి యొక్క సేవలు ఉపయోగపడాలని అభిలాసించారు. సమయం నగదు మేధో సంపతి ఈ మూడింటిలో ఏదో ఒకటి తన జాతి కోసం కేటాయించినట్లయితే ఈ సమాజంలో ఆ జాతి మనుగడ ఎంతో బాగుంటుందని అభివర్ణించడం జరిగింది అదేవిధంగా ప్రతి మనిషి తన జీవితంలో చదువు అనే ఆయుధాన్ని ముందు పెట్టుకున్నట్లైతే విజ్ఞాన ఘనిని ఆస్వాదించినట్లయితే తను అనుకున్న లక్ష్యాలు తను అనుకున్న మైలురాళ్లు దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమతా సైనిక్ దళ్ దేశ ఉపాధ్యక్షులు దిగంబర కాంబ్లీ మాట్లాడుతూ మాల జాతి ఔన్నత్యాన్ని మాల జాతి పౌరుషాన్ని మాల జాతి చరిత్రను చాలా చక్కగా వివరిస్తూ ఈ యొక్క తన జాతిని తన జాతి యొక్క పూర్వపరాలను విద్యార్థి దశనుంచే తెలుసుకొని జాతిలో గొప్ప వ్యక్తులుగా పేరు పొందాలని తద్వారా సమాజానికి ఉపయోగకరంగా ఉండాలని పేర్కొన్నారు.

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య మాట్లాడుతూ మనువాదులతో ఫొత్తు పెట్టుకున్న మందకృష్ణ మాలల మీద విషం చిమ్మటం మానుకొని 341 అధికరణ ద్వారా రాజ్యాంగ సవరణ చేసుకొని మీకు చేతనైతే నీ మోడీతో పార్లమెంట్లో చట్ట సవరణ చేపించుకో కానీ మాలల మీద విషయం చిమ్మితే ఖబర్దార్ అంటూ తీవ్రంగా ద్వాజమెత్తారు. చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయి కానీ మళ్లీ నీ జాతిని డప్పు కొట్టే కాడికి తీసుకెళ్లి ఉద్యోగాలు రాలేదని మొసలి కన్నీరు కారుస్తూ జాతిని అడ్డం పెట్టుకొని నీవు ప్రజాక్షేత్రంలో ఎంతో కాలం మనగడం సాధించలేవని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ మాల మహానాడు ఉమ్మడి జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోకన్వీనర్ పల్లా రాజశేఖర్, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గుండేటి రమేష్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల జిల్లా నాయకులు జంగం లక్ష్మణరావు, ప్రసాద్, డా.బి.ఆర్.అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య గౌరవ అధ్యక్షులు మర్రి ప్రకాష్, గార్లపాటి రవి, జి కృష్ణ, అధ్యక్షుడు దాసరి వీరబాబు, ఉపాధ్యక్షులు పనికి పాపారావు గండమల్ల ప్రభాకర్ రావు జాయింట్ సెక్రెటరీ పాలకుర్తి భాస్కర్, పనితీ రమేష్ బాబు నందికోల బాలకృష్ణ, బుర్రి నరసింహారావు ముత్తమాల ప్రకాష్ గోరంట్ల వెంకటేశ్వర్లు పూరేటి వెంకటేశ్వర్లు హరీష్ దామాల రామారావు గుజ్జు కృష్ణ వరికుటి మోహన్, కందుల చంద్రయ్య ఆటాపాట పాగి వెంకన్న, కొరివి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ పార్కు సమీపంలో దుప్పి కళేబరం లభ్యం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణ శివారు అర్బన్ పార్క్ సమీపం లోని మామిడి తోటలో దుప్పి పిల్ల,తల్లి కళేబరం లభ్యం అయింది.తోట యజమాని చల్లగుంల నరసింహారావు అడవి జంతువుల కళేబరాన్ని గుర్తించి సమాచారం అందించారు.తోటకు సమీపంలోని అర్బన్ పార్క్ నుండి జంతువులు బయటకు వచ్చి కుక్కలధాడిలో మృతి చెంది ఉంటాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అయితే గతం లో కూడా అర్బన్ పార్క్ నుండి అడవి దుప్పులు బయటకు వచ్చి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకున్నాయి అని ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యంతో నే అడవి జంతువులు అర్బన్ పార్క్ నుండి బయటకి వచ్చి కుక్కల భారీన పడి మృతి చెందుతున్నాయి అని స్థానికులు ఫారెస్ట్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..ఇకనైనా అర్బన్ పార్క్ నుండి దుప్పులు బయటికి రాకుండా చర్యలు తీసుకోవాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో తుమ్మల

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



శుక్రవారం మొగిలి పాపి రెడ్డి ఫంక్షన్ హాల్ లో కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవి కుమార్తె నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని వధూవరులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆశీర్వదించారు.

# మాస్టర్ చెఫ్ పోటీలో యువ చెఫ్‌లు నారాయణ ఇంగ్లీష్ మీడియం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





నారాయణ ఇంగ్లీష్ మీడియం జమ్మిబండ పాఠశాల లో 1నుండి 5 తరగతుల విద్యార్థులు తమ కుకింగ్ సృజనాత్మకతను ఉత్కంఠభరితమైన మాస్టర్ చెఫ్ పోటీలో ప్రదర్శించారు . అక్కడ వారు వివిధ రకాల నిప్పులేని వంటకాలను తయారు చేశారు . విద్యార్థుల నుండి ఉత్సాహంగా పాల్గొనడం మరియు తల్లిదండ్రుల నుండి అపారమైన మద్దతుతో ఈ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది . ఈ పోటీ యువ మనస్సులలో సృజనాత్మకత , ఆవిష్కరణ మరియు ఆరోగ్యకరమైన ఆహారం పట్ల ప్రేమను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది . పోషక విలువలు , వాడే పదార్థాలను వివరిస్తూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో తమ వంటకాలను ప్రదర్శించారు . వారి ప్రయత్నాన్ని న్యాయనిర్ణేత చెఫ్ మనోజ్ మరియు ప్రేక్షకులు ప్రశంసించారు . ఈ సందర్భంగా ఏజీఎం రాంకీ మాట్లాడుతూ ఇలాంటి పోటీలు పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసి వారికి అవసరమైన జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయని వివరించారు . ఆర్ఐ క్రాంతి , ప్రిన్సిపల్ రేఖ , కోఆర్డినేటర్ వినోద , ఏఓ నరసింహారావు కూడా యువ చెఫ్‌ల ఉత్సాహాన్ని అంకితభావాన్ని అభినందించారు . పిల్లలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మార్గదర్శకత్వం మరియు మద్దతుతో ఈ కార్యక్రమం మరింత ప్రత్యేకమైంది . ఈ పోటీ విద్యార్థుల కుకింగ్ నైపుణ్యాలను మెరుగుపర్చడమే కాకుండా వారి ఆత్మవిశ్వాసం మరియు ప్రదర్శన సామర్థ్యాలను కూడా పెంచింది . భవిష్యత్తులో ఇలాంటి ఇంటరాక్టివ్ మరియు నైపుణ్యాన్ని పెంచే ఈవెంట్‌లను నిర్వహించేందుకు పాఠశాల మరింత ఎదురుచూస్తోందని తెలిపారు .

# విద్యుత్తు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం ఎస్.ఈ కార్యాలయం లో చండీగర్ ఉత్తరప్రదేశ్ లో విద్యుత్తు , ప్రైవేటీకరణ వ్యతిరేక ముగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఇంజనీర్స్ అండ్ ఎంప్లాయిస్ ఖమ్మం జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని జరిపినారు . ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు ప్రైవేటీకరణ జరపడానికి కేంద్ర ప్రభుత్వం శరవేగంగా కింద పావులు పలుకుతున్నదని , దొడ్డి దారిన అమలు చేయాలని చూస్తున్నదని నిర్బంధాలను విధిస్తూ వేధిస్తుందని , ఎస్మా ను ప్రయోగించినదని దీనిని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు . ఈ కార్యక్రమంలో కన్వీనర్ డివిజనల్ ఇంజనీర్ హీరా లాల్ , డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు ,అకౌంట్ ఆఫీసర్ మురళి , యూనియన్ నాయకులు మందడపు సత్యనారాయణ , ఎం ప్రసాద్ , రవి కుమార్ , నరేష్ , కె నాగేశ్వరరావు , ఆర్ సత్యనారాయణ , శ్రీధర్ , రజని , మానస , ఖైరున్నీ సా పాల్గొన్నారు .

# వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవము సందర్భంగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయములో ప్రత్యేక పూజలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం గుట్లల బజార్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయములో ఘనంగా వాసవి కన్యకాం రమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవము సందర్భంగా (అగ్నిగుండ ప్రవేశము చేసినరోజు) గోపూజ , ఆలయ ప్రదక్షిణం , గణపతి పూజ , క్షీరఘటపూజ , 18 మంది కన్యలచే సంకల్ప సిద్ధి కొరకు క్షీరాభిషేకం , మూలవిరాటికి క్షీరాభిషేకం తదుపల అమ్మవారి అలంకార దర్శనము, ప్రత్యేక పూజ , మహిళా భక్తులచే సామూహిక శ్రీ లలితాసహస్రనామ సహిత కుంకుమార్చన మహానివేదన , నీరాజన మంత్రపుష్పములు , మహిళా భక్తులచే సామూహిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మ వారి జీవిత చరిత్ర పారాయణము , సౌందర్యలహరి పారాయణము తదుపరి వాసవి మూలవంత్ర హవనము , పూర్ణాహుతి తదుపరి అమ్మవారి ఆజ్ఞానుసారం 102 జ్యోతుల ప్రజ్వలన తదుపరి అమ్మవారికి పంచహారతులు , దర్బారుసేవ , నీరాజన , మంత్రపుష్పములు , తీర్థప్రసాద వితరణ వంటి కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేళ్ళ చెరువు వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి దేవత అనిల్ కుమార్ , గౌరవ అధ్యక్షులు చెరుకూరి కృష్ణమూర్తి , చిన్ని కృష్ణారావు , గోళ్ళ భాస్కర్ , ఆమంచి రవిచంద్ర , శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు